సాక్షి 24|7
సిద్దిపేట
మంగళవారం 29-8-2017



జిల్లాకు చాన్స్ మిస్?!

- ఈ నెల 31న డీఐఈఓ ఉద్యోగ విరమణ
- కొత్త అధికారిగా అవకాశం మెదక్‌కు?
- జిల్లా వాసినే నియమించాలని డిమాండ్
- మంత్రి చొరవ చూపాలని అధ్యాపకుల విన్నపం

డీఐఈఓ పోస్టు.. ఔట్!

సిద్దిపేట ఎడ్యుకేషన్:

పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల్లో విద్య, ఉద్యోగాల్లో స్థానికులకు అన్యాయం జరుగుతోందని ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అంటున్నారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీఐఈఓ) నియామక వ్యవహారమే ఇందుకు నిదర్శన మని వారంటున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుకు ముందు ఇంటర్మీడి యట్ విద్యకు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ), జిల్లా వృత్తి విద్యాధికారి (డీవీఈఓ) అనే రెండు జిల్లా స్థాయి పోస్టులుండేవి. కొత్త జిల్లాల ఏర్పాటుతో రెండు పోస్టులనూ కలిపి ఇంటర్ విద్యాధి కారి (డీఐఈఓ) పేరుతో ఒకే పోస్టుగా మార్చారు. దీంతో సిద్దిపేట, మెదక్ జిల్లాలకు కలిపి సిద్దిపేటలో జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యా లయాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో జిల్లాలో సీనియర్ ప్రిన్సిపాల్‌గా స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో విధులను నిర్వహిస్తున్న డాక్టర్ ఎల్.నాగమునికుమార్‌కు ఆర్డర్ టు సర్వ్ పేరుతో డీఐఈఓగా

- మిగతా 2లో▸





బియ్యం సేకరణ

చకచకా!

- సీజన్‌వారీగా సేకరించేందుకు చర్యలు
- ఆలస్యం చేయొద్దని మిల్లర్లకు ఆదేశాలు
- నెలాఖరులోపు బియ్యం సరఫరాకు చర్యలు
- ఇప్పటికే పూర్తయిన ఖరీఫ్ బియ్యం సేకరణ
- రబీ బియ్యం సేకరణకు ఉరుకులు పరుగులు

సాక్షి, సిద్దిపేట:

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడమే కాదు.. దాన్ని మిల్లర్లకు అప్పగించి వెంటనే మర ఆడించి సేకరించేందుకు చర్యలు చేపడుతోంది. బియ్యం సేకరణలో కాలయాపన జరగకుండా జిల్లా అధికారులు కట్టడి చేస్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)లో జాప్యం జరగొద్దని, వచ్చిన ధాన్యాన్ని చకచకా సరఫరా చేయాలని మిల్లర్లకు జిల్లా మార్కె టింగ్ అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. దీంతో బియ్యం సేకరణ పనిలో మిల్లర్లు నిమగ్నమ య్యారు. గతంలో మిల్లర్లు ప్రభుత్వం నుంచి వచ్చిన ధాన్యాన్ని ఆలస్యంగా మర ఆడించి, 2–3 నెలలకు బియ్యం సరఫరా చేసే వారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా సీవీ ఆనంద్ బాధ్యతలు తీసుకున్నాక పౌరసరఫరాల విభాగంలో పలు మార్పులు తెచ్చారు. ఏ సీజన్‌లో ఇచ్చిన కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని ఆ సీజన్‌లోనే రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో బియ్యం సేకరణపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతీ నెలా జిల్లా జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్లతో సమావే శమై బియ్యం సేకరణపై ఆరా తీస్తున్నారు. సీఎంఆర్ త్వరగా పూర్తి చేయాలని మిల్లర్లపై ఒత్తిడి తెస్తున్నారు. గడువులోపు ఇవ్వకుంటే జరిమానా వేస్తామని హెచ్చ రిస్తున్నారు.

ఖరీఫ్‌లో 29,204 మెట్రిక్ టన్నులు..

గత ఖరీఫ్‌లో జిల్లాలో పండిన ధాన్యం కొనుగోలుతో జిల్లాలోని 67 రైస్ మిల్లర్ల ద్వారా 29,204.957 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సేకరించారు. రైతుల వద్ద

- మిగతా 2లో▸

వినాయక @ 108



ఫొటోలు: -కోహెడరూరల్ (హుస్నాబాద్)

చెంచెల్‌చెర్వుపల్లిలో చిన్నారులు చిట్టిపొట్టి చేతులతో మట్టి గణపతులను వినూత్నంగా నిమజ్జనం చేశారు. తిరంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల క్రితం.. విద్యార్థులు చెరువు మట్టి తెచ్చి, ఆవుపేడను కలిపి 108 గణేశ్‌లను తయారు చేశారు. అంతకుముందే నాటిన 108 కొబ్బరి మొక్కల మొదళ్లలో సోమవారం 108 విగ్రహాలను నిమజ్జనం చేశారు. పర్యావరణ స్పృహ పెంచేందుకే ఈ ప్రయత్నం చేసినట్టు ఫౌండేషన్ ప్రతినిధి తెలిపారు.

గర్భశోకం

- ఎంసీహెచ్‌లో పసికందు మృతి
- కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిన గర్భిణి
- గర్భంలోనే కన్నుమూసిన శిశువు
- వైద్యుల నిర్లక్ష్యమే కారణమన్న బంధువులు
- ఉమ్మనీరు మింగడం వల్లేనన్న వైద్యులు



శిశువు మృతదేహంతో బంధువులు

సిద్దిపేట కమాన్:

కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణికి పుత్ర శోకం మిగిలింది. ఆమెను పరీక్షించిన వైద్యులు.. నొప్పు లు మరింత అధికం కావడంతో ప్రసవం కోసం చేసిన ప్రయ త్నాలు విఫలమయ్యాయి. తల్లి గర్భంలోనే పసికందు మృతి చెందడం, ఇందుకు వైద్యుల

- మిగతా 6లో▸

వాలీబాల్ టోర్నీకి వర్షం దెబ్బ

త్వరలో మళ్లీ తేదీల ప్రకటన


డీఈఓను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ తదితరులు

ములుగు(గజ్వేల్): క్రీడాభిమానులను ఉర్రూతలూగించాల్సిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు వర్షం బ్రేక్ వేసింది. మర్కూక్ వేదికగా సోమవారం నుంచి రెండు రోజులపాటు కొనసాగాల్సిన ఈ పోటీలకు మొదటి రోజే వర్షం దెబ్బపడింది. ముఖ్యాతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి, గడా ఓఎస్డీ హన్మంతరావు, జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డితో కలసి జెండాను ఎగురవేసి టోర్నీని ప్రారంభించారు. జిల్లాలోని 22 మండలాల నుంచి 44 జూనియర్, సీనియర్ బాలుర జట్లు, మరో 44 జూనియర్, సీనియర్ బాలికల జట్లు టోర్నీలో తలపడాల్సి ఉంది. తొలిరోజు సీనియర్ బాలబాలికలకు చెందిన 44 జట్లు మర్కూక్ పాటశాలకు చేరుకున్నాయి. మార్చ్ ఫాస్ట్ పూర్తి కాగానే వర్షం మొదలు కావడంతో టోర్నీని వాయిదా వేశారు. తదుపరి తేదీలను మళ్లీ ప్రకటిస్తామని మర్కూక్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అమర్‌నాథ్‌రావు తెలిపారు. అనంతరం ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డిని మర్కూక్ పాఠశాల హాల్‌లో ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఆర్డీసీ చైర్మన్ తూకుంట నర్సారెడ్డి ఘనంగా సన్మానించారు.

గడా ఓఎస్డీ హన్మంతరావు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెట్రీ సుజాత, జెడ్పీటీసీలు సింగం సత్తయ్య, రామచంద్రం, జిల్లా నెట్‌బాల్ అసోషియేన్ అధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఇంద్రసేనారెడ్డి


ఇంద్రసేనారెడ్డి,


కె.శ్రీదేవి,

దుబ్బాకరూరల్(దుబ్బాక): దుబ్బాక మండలం ధర్మాజీపేట జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మల్లుగారి ఇంద్రసేనారెడ్డిని రెండోసారి ఏకగ్రీవంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అలాగే, దుబ్బాక బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న కె.శ్రీదేవిని జిల్లా మహిళ అసోషియెట్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డీఐఈఓ పోస్టు.. ఔట్!

▶మొదటిపేజీ తరువాయి

బాధ్యతలను అప్పగించారు. సిద్దిపేట డీఐఈఓ పరిధిలో మెదక్ జిల్లాను ఉంచినప్పటికి ఆర్డర్ టు సర్వ్ ద్వారా మెదక్‌కు ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించారు. ఈ బాధ్యతను అక్కడి సీనియర్ ప్రిన్సిపాల్‌కు అప్పగించారు. ఈ నెల 31తో డీఐఈఓ నాగమునికుమార్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఇన్‌చార్జి డీఐఈఓగా మెదక్ జిల్లాకు చెందిన ఓ సీనియర్ ప్రిన్సిపల్ పేరును ఇంటర్మీడియట్ కమిషనరేట్ అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఫలితంగా సిద్దిపేట జిల్లాకు డీఐఈఓ నియామకంలో అన్యాయం జరుగుతుందని జిల్లాలోని ప్రిన్సిపాల్స్, లెక్చరర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లాలో ఉండే సీనియర్ ప్రిన్సిపల్స్‌కు ఇన్‌చార్జిగా డీఐఈఓ బాధ్యతలను అప్పగిస్తే స్థానికంగా అందుబాటులో ఉంటూ పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు వీలుంటందని వారంటున్నారు. ఇన్‌చార్జి పోస్టులకు జిల్లాలోని సీనియారిటీని మాత్రమే పరిగణలోకి తీసుకోవాల్సి ఉన్నా దానిని కాదని రెండు జిల్లాల్లోని సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవడం సరికాదని పలువురు ప్రిన్సిపాల్స్ అభిప్రాయపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో..: గతంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో మెదక్, హైదరాబాద్ జిల్లాలకు కలిపి హైదరాబాద్‌లో డీవీఈఓ కార్యాలయం ఉండేది. ఉమ్మడి జిల్లా వారిని ఏనాడూ డీవీఈఓగా నియమించలేదు. మెదక్ జిల్లాలో సీనియర్లు ఉన్నా.. హైదరాబాద్‌లో డీవీఈఓ కార్యాలయం ఉండడంతో అక్కడి వారికే బాధ్యతలను అప్పగించారు. గతంలో మెదక్, హైదరాబాద్ జిల్లాలకు ఉమ్మడిగా ఉన్న రెగ్యులర్ డీవీఈఓ పోస్టు నియామకంలో పాటించని సంప్రదాయాన్ని సిద్దిపేట జిల్లా ఇంచార్జీ డీఐఈఓ పోస్టు విషయంలో ఎం దుకు తెస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా, డీఐఈ ఓ పోస్టు మెదక్ జిల్లాలోని సీనియర్ ప్రిన్సిపాల్‌కే దక్కేలా ప్రిన్సిపల్స్ సంఘం నేత చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తుంది.

24 గంటల కరెంటు వద్దు

నంగునూరు మండల సభలో తీర్మానం

నంగునూరు(సిద్దిపేట): 24 గంటలు కరెంటు సరఫరాతో మోటార్లు వేడెక్కి కాలిపోతున్నయని, భూగర్భ జలాలు అడుగంటి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు వాపోయారు. 12 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని సోమవారం ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నంగునూరు మండల సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు.

ఉమ్మడి జిల్లా రైతు సమన్వయ సమితి ఇన్‌చార్జిగా హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సమన్వయ సమితిలను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో భాగంగా సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఇన్‌చార్జిగా హరీశ్‌రావును నియమించారు.

చకచకా!

▶మొదటిపేజీ తరువాయి

నుంచి ఖరీఫ్ సీజన్‌లో 43,576.140 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. వీటిని మిల్లర్లకు అప్పగించి త్వరగా సీఎంఆర్ అందచేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మిల్లర్లు త్వరితగతిన మిల్లింగ్ చేసి బియ్యం ప్రభుత్వానికి అందచేశారు.

రబీలో 59 శాతం సీఎంఆర్ పూర్తి

ఖరీఫ్ ధాన్యం సీఎంఆర్ త్వరితగతిన పూర్తి చేసిన మిల్లర్లు రబీ ధాన్యం మిల్లింగ్ చేసి బియ్యం సరఫరా చేయడంలో కొంతమేరకు జాప్యం చేస్తున్నారు. ఈ రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 43,176 మంది రైతుల నుండి ఏ గ్రేడ్ ధాన్యం 17,89,832 క్వింటాళ్ళ, సీ- గ్రేడ్ ధాన్యం 55804.80 మెట్రిక్ టన్నులు మొత్తం 1845636.80 క్వింటాళ్లు రూ.2784288788 వెచ్చించి కొనుగోలు చేశారు. 68 శాతం బియ్యం ఇవ్వాలనే షరతుతో సిద్దిపేట మిల్లర్లతోపాటు, కరీంనగర్, వరంగల్ మిల్లర్లకు అప్పగించారు. ఇంకా జిల్లాలోని హుస్నాబాద్‌లో నాలుగు, చేర్యాలలో ఒకటి, సిద్దిపేటలో 26 మొత్తం 31 పారా బాయిల్డ్ మిల్లులకు అందచేశారు. మొత్తం 1,13,903 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎంఆర్ డెలివరీ కావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 67,500 మెట్రిక్ టన్నులు బియ్యం సరఫరా చేశారు. మిగిలిన 46,403 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేయాల్సి ఉంది. సీఎంఆర్ డెలివరీ చేసిన బియ్యం ఎఫ్‌సీఐ సనత్‌నగర్, హుస్నాబాద్ జమ్మికుంట, చేర్యాల మిల్లుల నుంచి జనగామ ఎఫ్‌సీఐకి పంపినట్లు అధికారులు చెబుతున్నారు.

ఆగస్టు చివరి నాటికి లక్ష్యం పూర్తి చేస్తాం



ఆగస్టు చివరి నాటికి సీఎంఆర్ సేకరణ పూర్తి చేస్తాం. ఇప్పటికే కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మిల్లర్లతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటి వరకు 59.26 శాతం లక్ష్యం చేరాం. మిగిలిన బియ్యం తర్వగా సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశాం. గడువులోపు సీఎంఆర్ డెలివరీ ఇవ్వని మిల్లర్లపై చర్యలు తీసుకుంటాం. సకాలంలో మిల్లింగ్ చేస్తేనే నాణ్యమైన బియ్యం వస్తాయి.

– రవీందర్, మార్కెటింగ్ డీఎం

విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహిద్దాం

సిద్దిపేట జోన్:

సిద్దిపేట పట్టణంలో వినాయక విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేద్దామని ఆర్‌డీఓ ముత్యంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణాచారి సూచించారు. కోమటి చెరువు కట్టపై సోమవారం నిమజ్జన ప్రక్రియపై మండపాల నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, చింతల చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. రెండు రోజుల పాటు నిమజ్జనానికి అవకాశం కల్పించామన్నారు. చెరువు వద్ద భారీ క్రెయిన్లు, గజ ఈతగాల్లను అందుబాటులో ఉంచామన్నారు. అంతకు ముందు విద్యుత్, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, మత్స్యశాఖ అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో నీటి పారుదల శాఖ ఈఈ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ పరమేశం, సీఐ ఆంజనేయులు, విద్యుత్ ఏఈ అశోక్, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలు

బీఎంఎస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి రాధాకృష్ణ

సిద్దిపేటఅర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, వాటిని విడనాడాలని బీఎంఎస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి రాధాకృష్ణ పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో బీఎంఎస్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని 10 లక్షల కార్మికులతో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

డిసెంబర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 2018 ఫిబ్రవరి 10, 11వ తేదీల్లో బీఎంఎస్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతిగౌడ్, ముద్దం రాజిరెడ్డి, కిష్టయ్య, ఉమేష్‌గౌడ్, కొండల్‌రెడ్డి, రాజు, ముబీన్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 56 దరఖాస్తులు

సిద్దిపేటటౌన్: సిద్దిపేటలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు 56 దరఖాస్తులు సమర్పించారు. సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రామరెడ్డి వినతులను స్వీకరించారు. అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, ఆర్డీవో ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

- వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘటన
- కళాశాల నచ్చక..
- మనస్థాపానికి గురై ఉరేసుకున్న విద్యార్థిని
- కళాశాల యాజమాన్యం, ఏఓ వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ



సహస్ర మృతదేహం

హత్నూర(సంగారెడ్డి): వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తుర్కల ఖానపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి గ్రామానికి చెందిన అనకాపల్లి రాజశేఖర్, అరబిందా దంపతుల కుతూరు సహస్ర(17)ను రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో 2016లో చేర్పించారు. ప్రస్తుతం సహస్ర ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కొద్ది నెలల నుంచి కళాశాలలో సీనియర్ విద్యార్థినులు తనను తరచూ ఇబ్బందులు పెడుతున్నారని సహస్ర తండ్రి రాజశేఖర్‌కు చెప్పింది. ఈ కళాశాల నచ్చడం లేదని పేర్కొంది. దీంతో 15 రోజుల క్రితం రాజశేఖర్ కళాశాల ఏఓ భిక్షపతితో మాట్లాడారు. హాస్టల్‌లో కనీసం మహిళా వార్డెన్ లేకపోవడంతో తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో విద్యార్థిని సహస్ర ఆదివారం అర్ధరాత్రి తన గదిలోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇదే గదిలో ఉంటున్న తోటి విద్యార్థిని స్రవంతి ఫ్యాన్‌కు వేలాడుతున్న సహస్రను చూసి కేకలు వేసింది. గదిలోని విద్యార్థులు లేచి ఒక్కసారిగా అరుపులు, కేకలు పెట్టారు. పక్క గదుల్లోని విద్యార్థులు వచ్చి సహస్రను బతికించే ప్రయత్నం చేశారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న విద్యార్థినిని కిందికి దింపారు. అప్పటికే సహస్ర మృతి చెందింది. వెంటనే ఏఓ భిక్షపతికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఏఓ వెంటనే హాస్టల్‌కు వచ్చి పరిశీలించి... యాజమన్యానికి తెలిపారు. విద్యార్థిని తండ్రి రాజశేఖర్‌కు రాత్రి ఏఓ ఫోన్ చేసి ×మీ కూతురు ఆత్మహత్య చేసుకుంది₹అని సమాచారం ఇచ్చారు. మృతురాలి కుటుంబీకులు ఒక్కసారిగా కన్నీరుమున్నీరయ్యారు. కల్వకుర్తి నుంచి తల్లిదండ్రులు, బంధువులు సోమవారం ఉదయం కళాశాల వద్దకు చేరుకున్నారు. ఒక్కగానొక్క కూతురు సహస్ర మృతి చెందడాన్ని చూసి బోరున విలపించారు. సమాచారం అందుకున్న జిన్నారం సీఐ శ్యామల వెంకటేశం, ఎస్ఐ రాజేష్‌నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సహస్ర మృతదేహం వద్ద సూసైడ్ నోట్ లభించింది. ×ఈ కళాశాల నచ్చడం లేదు. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే స్నేహితులు లేరు. ఈ కాలేజీ నుంచి బయటకు వెళ్తుదామంటే... ఫ్యామిలీ ఇబ్బందులు.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్న. వీలైతే నన్ను క్షమించండి. తమ్ముడిని బాగా చూసుకోండి. వాడిని మాత్రం హాస్టల్‌లో వేయకండి₹ అంటూ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతి వేధింపులే తన కుతూరు ఆత్మహత్యకు కారణమని మృతురాలి తండ్రి అనకాపల్లి రాజశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశం తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ



ఢిల్లీలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మహిషాసురమర్దినిగా సహస్ర(ఫైల్)

భరతనాట్యంలో దిట్ట..

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని సహస్ర కూచిపూడి, భరతనాట్యంలో మంచి ప్రవీణ్యం ప్రదర్శించేది. 2007 కల్వకుర్తిలో స్వర్ణభారతి కళానిలయం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శించింది. గత సంవత్సరం హైదరాబాద్‌లో వందేమాతరం పౌండేషన్, కౌన్సిల్ బార్ గ్రీవెన్స్ వెరిల్స్ నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల్లో సహస్ర పాల్గొంది. గత ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో అంతర్జాతీయ సైన్స్‌ఫెయిర్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిషాసురమర్దినిగా చక్కటి ప్రతిభను కనబర్చిన విద్యార్థిని సహస్రను ప్రముఖులు అభినందించారు.

యాజమాన్యమే కారణం..



కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతి పెట్టిన ఇబ్బందులను భరించలేక మనస్థాపంతో నా కూతురు ఆత్మహత్య చేసుకుంది. సీనియర్ విద్యార్థినులు నా కుతూరును వేధించారు. యాజమన్యం పట్టించుకోలేదు. ఏఓ భిక్షపతి నా కుతూరును వేధించడంతోనే ఆత్మహత్య చేసుకుంది. నా కుతూరు ఆత్మహత్యకు కారణమైన కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి.

– రాజశేఖర్, మృతురాలి తండ్రి

చదవలేకనే.. ఆత్మహత్య

ఇంటి సమస్యలతో పాటు చదువుపై ఇష్టం లేక మనస్థాపానికి గురై క్షణికావేశంలోనే సహస్ర ఆత్మహత్య చేసుకోవచ్చు. యాజమాన్యంగానీ, నేనుగానీ, విద్యార్థినులుగానీ ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదు. కళాశాలలో ఉండటం ఇష్టం లేదని, ఇంటికి వెళ్తుతానని సహస్ర తోటి విద్యార్థులతో చెప్పేదట. బాగా చదువుకోవాలని తండ్రి రాజశేఖర్ నచ్చజెప్పి 10 రోజుల క్రితం కళాశాలలో సహస్రను వదిలివెళ్లారు.

– భిక్షపతి, ఏఓ

కలకలం

- కళాశాలలో నాలుగు నెలల క్రితం ఓ విద్యార్థిని ఆత్మహత్యా యత్నం
- తాజాగా మరో విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య
- ర్యాగింగ్‌గా..? లేక ఇతర ఇబ్బందులా..
- భయాందోళన చెందుతున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం తుర్కల ఖానపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో వరుస సంఘటనలు కలకలం రేపుతున్నాయి. నిజామాబాద్ జిల్లా వర్నికి చెందిన శిరీష ఈ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గత ఏప్రిల్ 24వ తేదీన కళాశాలలో ఓ విద్యార్థిని డబ్బులను ఎవరో దొంగలించారు. ఈ విషయంలో కళాశాల హెచ్ఓడీ యాకూబ్, ఏఓ భిక్షపతి 25వ తేదీన శిరీషను మందలించారు. వారి వేధింపులను భరించలేక ఏప్రిల్ 27న తన కుతూరు శిరీష భవనం పైనుంచి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటంతో ఆమె కాలు విరిగిందని, కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని తండ్రి సాయి బాబా, కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు యాకూబ్, భిక్షపతిపై కేసు నమోదు చేసి అప్పట్లో వారిని కోర్టుకు రిమాండ్ చేశారు. శిరీష సంఘటన మరువకముందే ఇదే కళాశాలలో తాజాగా నాగల్ కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సహస్ర(17) ఆదివారం అర్ధరాత్రి హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వరుస సంఘటనలతో ఇటు విద్యార్థినులు, తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ×అసలు కళాశాలలో విద్యార్థినులు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారు? విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కళాశాల యాజమాన్యం ఎందుకు పట్టించుకోవడం లేదు? అని విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. సీనియర్లు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తున్నారని సహస్ర తండ్రి బహిరంగంగానే ఆరోపించారు. యాజమాన్యం పర్యవేక్షణ లేకపోవడంతోనే విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. భవిష్యత్‌తో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం

పెద్దమ్మగుడిలో చోరీ

దుబ్బాక: దుబ్బాక మండలం ఆకారం పెద్దమ్మగుడిలో ఆదివారం రాత్రి చోరి జరిగింది. రోజుమాదిరిగా సోమవారం ఉదయం పూజ కార్యక్రమాలు నిర్వహించడానికి వెళ్లిన భక్తులకు పగుల కొట్టిన గుడి తలుపులు, గల్లా పెట్టె కనిపించాయి. దేవాలయ గల్లా పెట్టెలోని రూ.15 వేల నగదు, పుస్తెమెట్టెలు, రూ.25 వేల విలువైన మైక్ సెట్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. పెద్దమ్మగుడిలో జరిగిన చోరీ విషయంపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



చోరీ జరిగిన ఆకారం పెద్దగుడి

గుట్కాల స్వాధీనం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలో కత్తి రమేష్ ఇంట్లో దాడి చేసి రూ.57,300 విలువ చేసే వివిధ రకాల గుట్కాలను స్వాధీనం చేసుకుని నిందుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ అబిలాష్ తెలిపారు. ఆదివారం రాత్రి కత్తి రమేష్ ఇంటిలో సోదాలు నిర్వహించామన్నారు. మాదురి టోబాకో, త్రిబుల్ ఎక్స్ 12 వందల ప్యాకెట్లు, సాగర్ 2,210 ప్యాకెట్లు, అంబార్ 2,425 ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని కత్తి రమేష్‌ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సుధాకర్, నాగరాజు, మోహన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



గుట్కాలతో నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని మల్లెంపేట గ్రామంలో సోమవారం ఉదయం విద్యుత్‌షాక్‌కు గురై రైతు కుర్మదేవయ్య(60) మృతి చెందాడు. మల్లంపేటకు చెందిన రైతు కుర్మదేవయ్య గడ్డి కోసేందుకు వెళ్లి మోటారు ఆపాలని స్టార్టర్ వద్దకు వెళ్లాడు. విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
27.0°/23.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ట్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గ ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).
ఆలయంలో మంగళవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 87 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





Padi-Panta

జీవనియంత్రణ పద్ధతులు..
తెగుళ్ల నివారణ

వాతావరణ కాలుష్యానికి చెక్
ఆరోగ్యకరమైన పంటలకు సోపానం
గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్
(సెల్: 72888 94470) సలహాలు, సూచనలు

గజ్వేల్: రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు విచక్షణారహితంగా వాడటం వల్ల దుష్ఫలితాలు కలుగుతున్నాయి. పురుగులు, తెగుళ్ల రోగ నిరోధకశక్తిని పెంచుకొని ఏ మందులకు లొంగకుండా.. సమస్య జఠిలమవుతోంది. ఈ తరుణంలో రైతులు జీవనియంత్రణ పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలను పొందవచ్చని గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్ చెబుతున్నారు. ఈ పద్ధతుల వల్ల వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకొని లాభసాటిగా మార్చుకోవచ్చని వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం పలుచోట్ల జీవనియంత్రణ ప్రయోగశాలలను ప్రారంభించిందని చెప్పారు. వీటి ద్వారా ట్రైకోడెర్మా విరిడి, సుడోమోనాస్‌ను తయారు చేసిన రైతులకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రైకోడెర్మా విరిడి వాడకం, దీంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.



వ్యవసాయ శాఖ సరఫరా చేస్తున్న 'ట్రైకోడెర్మావిరిడి' ప్యాకెట్లు..

ట్రైకోడెర్మా విరిడి..
మనం పండించే వివిధ పంటలను వేరుకుళ్లు, మాగుడు తెగులు, ఎండు తెగులు, ఆశించి విపరీత నష్టాన్ని కలుగజేస్తున్నాయి. పంట భూముల్లో అనేక శిలీంద్రాలుంటాయి. వీటిలో స్క్లీరోషియం, ఫీథియం, ఫైటోఫ్తరా, పుజేరియం, పైరికులేరియం వంటిని మొక్కలకు తెగుళ్లను ఆశించేలా చేసి నష్టాన్ని కలుగజేస్తున్నాయి. వీటిని నాశనం చేయడంలో ట్రైకోడెర్మా విరిడి బాగా పనిచేస్తుంది. ఇది భూమిలో అతి త్వరగా వృద్ధి చెందుతుంది. దీనికి ఆమ్ల నేలలు, తటస్థ నేలలు అనుకూలం. వేరుశనగ, పప్పుధాన్యపు పైర్లు, కురగాయలు, పత్తి, నిమ్మ, కొబ్బరి, అరటి, పొగాకు, మిరప మొదలైన పంటలకు తీవ్రంగా నష్టం కలిగించే వేరుకుళ్లు, కాండం కుళ్లు, మాగుడు తెగులు, ఎండుతెగులు నివారణకు ఉపయోగపడుతుంది. దీన్ని వాడినపుడు వేరుచుట్టూ ఒక రక్షణ కవచం ఏర్పడి రక్షణ కవచం ఏర్పడుతుంది. ఇది విత్తనశుద్ధి చేయడానికి, సేంద్రియ ఎరువులతో కలిపి నేలలో వేయడానికి పనికి వస్తుంది. ట్రైకోడెర్మా విరిడిని పురుగు మందులతో కలిసి వాడకపోడం శ్రేయస్కరం.

తెగుళ్ల నివారణ ఇలా..
కాండం తెగులు: టమాట, వేరుశనగలో వచ్చే కాండం తెగులు నివారణకు దీన్ని విత్తశుద్ధి ద్వారా గానీ సాళ్లల్లో వేసే విధానంలో వాడవచ్చు.
విత్తనకుళ్లు: కురగాయలు, పొగాకు పంటలకు ఆశించే విత్తనకుళ్లు, వడల తెగులుకు విత్తనశుద్ధి ద్వారా గానీ మట్టితో కలిపే విధానంలో వాడవచ్చు.
కుళ్లు తెగులు: శనగ, కంది, పత్తి, టమాట పంటల్లో ఆశించి ఈ తెగులు నివారణకు విత్తనశుద్ధి ద్వారా గానీ మట్టితో కలపడంతో ద్వారా నివారించవచ్చు.
వేరుకుళ్లు: శనగ, పత్తి, టమాట పంటల్లో ఆశించి విత్తనశుద్ధి ద్వారా గానీ నేలల్లో వేయడం పద్ధతుల ద్వారా నివారించవచ్చు.
ఎర్రకుళ్లు: చెరుకు పంటలో ఆశించే ఈ తెగులు నివారణకు చెరుకు గడముక్కలను ముంచడం ద్వారా నివారించవచ్చు.
విత్తనశుద్ధి పద్ధతి: కిలో విత్తనానికి 8–10 గ్రాముల పొడి మందు సరిపోతుంది. 500 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి పొడిని 100 లీటర్ల నీటితో కలిపి ఉపయోగించుకోవాలి.

భూమిలో వేసే విధానం:
ఎకరాకు 2–3 కిలోలు దుక్కిలో వేయాలి. ట్రైకోడెర్మా విరిడి కిలో, వేపపిండి 10 కిలోలు, పశువుల ఎరువు 90 కిలోలను మిశ్రమంగా చేసి కావాల్సనంత తేమను అందించి వారంరోజులపాటు నీడలో ఉంచిన తర్వాత దుక్కిలో వేసుకోవాలి.

మోతాదు:
వేరుశనగ, పత్తి, పొద్దుతిరుగుడు, అపరాలు, పొగాకు, తమలపాకు, వంగ, బెండ, ఉల్లి, బంగాళదుంప, మిరప, పుచ్చ, వరి పంటలకు సంబంధించి కిలో విత్తనానికి 8–10 గ్రాములు వేస్తే సరిపోతుంది. చెరుకు, అల్లం, పసుపు పంటలకు సంబంధించి ఎకరాకు 500 గ్రాములతో విత్తనశుద్ధి చేస్తే సరిపోతుంది. 2–3 కిలోలు దుక్కిలో వేయాల్సి ఉంటుంది. కొబ్బరికి సంబంధించి మొక్కనాటినప్పుడు దాని వద్ద 25–50 గ్రాములు వేయాల్సి ఉంటుంది. ప్రతి ఆరు నెలలకోసారి మొక్కకు 50–70 గ్రాములు వేస్తే మంచి ఫలితాలుంటాయి. నిమ్మ, నారింజ తోటలకు సంబంధించి మొక్కనాటేటప్పుడు 10 గ్రాములు, ప్రతి ఆరు నెలలకోసారి 20–30 గ్రాములు మొక్క మొదళ్ల వద్ద వేయాల్సి ఉంటుంది.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి 95055 07605

సాక్షి సిద్దిపేట
మంగళవారం | ఆగస్టు | 29 | 2017

మన సిద్దిపేట



'నంగునూరు' సభ గరం.. గరం

- సభ్యుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం
- రంగనాయక సాగర్‌కు రైతుల సహకారంపై హర్షం

నంగునూరు(సిద్దిపేట):

సర్వసభ్య సమావేశానికి సభ్యుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నంగునూరు మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాకపోవడం సరికాదని, ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులపై ఫిర్యాదు చేస్తామని అన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైనప్పటికీ డబ్బులు రాలేదని సమావేశంలో పలువురు సర్పంచ్‌లు ఫిర్యాదు చేశారు. కాగా వివిధ కారణాల వల్ల 220 మందికి డబ్బులు ఖాతాల్లో జమ కాలేదని, వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఏఓ మోహన్ సమాదానం ఇచ్చారు. నంగునూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈపాస్ విధానంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని తహసీల్దార్ విజయభాస్కర్‌ను నిలదీశారు. అలాగే మిషన్ భగీరథ పనులు మందకొడిగా సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఏఈ నరేశ్‌ను నిలదీశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి



అధికారులను నిలదీస్తున్న సర్పంచ్

రైతులకు దన్యవాదాలు

రంగనాయక సాగర్ నిర్మాణం కోసం పరిహారం రాకున్నా భూముల్లో పనులు జరిగేలా సహకరిస్తున్న ఐదు గ్రామాల రైతులకు ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభం కావాల్సిన సభకు సకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. గతేడాది మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని లేకుంటే నిధులు వెనక్కి వెళ్తాయని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ సారయ్య, ఏఎంసీ చైర్మన్ పురేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింలుగౌడ్, పీఏసీఓస్ చైర్మన్లు రమేశ్ గౌడ్, సోమిరెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్, తహసీల్దార్ విజయభాస్కర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



నంగునూరు(సిద్దిపేట): నంగునూరు మండలం అప్పలాయిచెర్వులో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించేందుకు కొన్ని నెలల క్రితం మంచినీటి ట్యాంక్ నిర్మించారు. గ్రామంలో అన్ని ఇళ్లకూ పైపులైన్ వేసినప్పటికీ ట్యాంక్ నిర్మాణం అసంపూర్తిగా మిగలడంతో నీరు సరఫరా చేయడంలేదు. అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన కరువైంది.

వాట్సాప్ చేయండి..



మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

న్యూస్ బాక్స్

పీహెచ్‌సీ ప్రారంభించాలని వినతి

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని నాగపురి గ్రామంలో రెండేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలంటూ సోమవారం జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌చంద్రకు స్థానిక యువకులు వినతిపత్రం అందించారు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యసేవలు అందించాలని కోరినట్లు వారు తెలిపారు. వార్డు సభ్యుడు బండకింది కర్ణాకర్, సత్యనారాయణ, స్వామి, సిద్ధులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యోగ శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రోజుకో గంట యోగ సాధనతో ఆరోగ్యంగా జీవించవచ్చని శివాజి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతతను సాధించవచ్చన్నారు. సిద్దిపేట పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి ఆలయంలో రోజూ సాయంత్రం 5.30 గంటలకు యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చందు, శశిధర్ రెడ్డి, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

'కుల వృత్తులకు కేసీఆర్ అండ'

చేర్యాల(సిద్దిపేట): కనుమరుగవుతున్న కుల వృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని టీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శివగారి అంజయ్య, టీఆర్‌ఎస్వీ మండలాధ్యక్షుడు చంటి అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలతో బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌పై ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలన్నారు.
సమావేశంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు పరశురాములు, నాయకులు సురేందర్‌రెడ్డి, దేవర చంద్రారెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సతీశ్‌గౌడ్, శ్రీనివాస్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యుత్ అమర వీరులకు నివాళి

చిన్నకోడూరు(సిద్దిపేట): హైదరాబాద్ బషీర్‌బాగ్ పోరాటంలో మృతిచెందిన విద్యుత్ అమరవీరులకు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో చిన్నకోడూరులో ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ కార్యదర్శి రేవంత్‌కుమార్ మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిపై నిర్బంధాలు, అరెస్టులు దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
సిద్దిపేట కమాన్: విద్యుత్ పోరాట అమరవీరుల సాక్షిగా ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సంస్మరణ సభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కె.గోపాల స్వామి అధ్యక్షతన జరిగిన సభలో రేవంత్‌కుమార్, జగన్, శశిధర్, నాగరాజు, భాస్కర్, వెంకట్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం

- జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌రెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట):

జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొమురవెల్లి, ఐనాపూర్, తపాస్‌పల్లిల్లో మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన బూత్‌కమిటీలు, అనుబంధ సంఘాలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. మద్దూరు మండలం బైరాన్‌పల్లిలో వచ్చే నెల నాలుగో తేదీన నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సింహులు, మల్లేశం, స్వామిగౌడ్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, భిక్షపతి, మల్లేశం పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు

- సమస్యల పరిష్కారానికి పోరాటం
- జిల్లా కార్యదర్శి నరేశ్

చేర్యాల(సిద్దిపేట):

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐఎస్‌ఎఫ్ నిరంతరం పోరాడుతుందని జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల నరేశ్ అన్నారు. సోమవారం చేర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సభ్యత్వనమోదు కార్యక్రమానికి హాజరయ్యారు. టీఆర్‌ఎస్ హయాంలో విద్యారంగం సమస్యల వయలంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, కిరణ్‌కుమార్, రాఖేశ్, నవీన్, కృష్ణవంశి, భాను, అరుణ్, దివ్య, రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

- జాక్టో ఆధ్వర్యంలో ర్యాలీ
- కలెక్టరేట్‌లో వినతి

సిద్దిపేట ఎడ్యుకేషన్: ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలతో ముడిపడి ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు రామచంద్రం అన్నారు. సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఉద్యోగుల హక్కు అయిన పింఛన్‌కు ప్రభుత్వాలు విధిగా రక్షణ కల్పించాలన్నారు. సెప్టెంబర్ 1ని పింఛన్ విఘాత దినంగా భావించి మూకుమ్మడి సెలవులతో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో జాక్టో జిల్లా సభ్యులు జైన సత్యం, రామస్వామి, గౌరారెడ్డి, నర్సింగరావు, చంద్రభాను, పద్మారెడ్డి, రంగారావు, ప్రవీణ్‌కుమార్, వెంకటేశం, మనీశకుమార్, రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ

చిన్నకోడూరు(సిద్దిపేట): సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చిన్నకోడూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆందోళన ఉదృతం చేస్తామని పలువురు నాయకులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి విద్రోహదినంగా పాటించాలన్నారు. వివిధ సంఘాల నాయకులు నర్సింహాచారి, లక్ష్మయ్య, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

గొర్రెలకు వైద్యం చేయించాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): గుర్రాల గొంది గ్రామంలో గొర్రెలు అనారోగ్యంతో చనిపోతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గొర్రెలు పంపిణీ చేసింది. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి.

–సింగారవేణి బాలరాజు,
గుర్రాలగొంది

రైతు సమన్వయ కమిటీలతో మేలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ హాల్‌లో సోమవారం తెలంగాణ రైతు రక్షణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాంలింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన గ్రామ, మండల, జిల్లా రాష్ట్ర రైతు సమన్వయ కమిటీలతో రైతులకు మేలు కలుగుతుందన్నారు. వచ్చే సంవత్సరం ఖరీఫ్ నుంచి పెట్టుబడి కోసం ఎకరానికి రూ.8 వేలను భూసర్వే చేయించి రైతులకు అందించాలని ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం నియమించే సమన్వయ కమిటీల్లో రైతులనే ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశం అన్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు లక్ష్మయ్య, భూపతిరెడ్డి, రాంచంద్రారెడ్డి, రాజిరెడ్డి, దుర్గారెడ్డి పాల్గొన్నారు.

9న లోక్ అదాలత్

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర న్యాయాధికార సంస్థ ఆదేశాల ప్రకారం.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ్ చక్రవర్తి సూచనలతో సెప్టెంబర్ 9న మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ మార్గాన కేసులను స్నేహ పూర్వకంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్, భూ తగాదాలు, బ్యాంకు రికవరీలు, ప్రమాదాలు, విద్యుత్ చౌరం కేసులు, భార్యాభర్తల తగాదాల వంటి కేసులను సామరస్యంగా ఎలాంటి ఖర్చు లేకుండా రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు.

పాలకులు మారినా..అభివృద్ధి లేదు

సంగారెడ్డి క్రైం:

అనేక ఆంకాక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారారు కానీ అభివృద్ధి మాత్రం జరగడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం ఆరోపించారు. సోమవారం సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవనంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ..2000 సంవత్సరంలో ఆగస్టు 28న విద్యుత్‌చార్జీలు తగ్గించాలని బషీర్‌బాగ్‌లో ఉద్యమించిన ప్రజలపైన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అమానుషంగా కాల్పులు జరిపి ముగ్గురు ప్రాణాలను బలితీసుకుందన్నారు. అనేక మంది గాయాలపాలయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలు, బయట రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేస్తుందన్నారు. ప్రజల బాధలు తీర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆహారధాన్యాలు, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, మరో వైపు పెట్టుబడి గిట్టుబాటు ధర రాక రైతులు దివాళ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జీ. సాయిలు, బీ. యాదవరెడ్డి, బీ. నాగేశ్వర్‌రెడ్డి, ఎం.మల్లేశ్వరీ, నాయకులు కృష్ణ, ఎండీ మహబూబ్‌ఖాన్, పాశ, మాణెమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

గర్భశోకం

▶మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు ఆందోళనకు దిగడంతో సిద్దిపేట ఏరియా ఆసుపత్రి వద్ద సోమవారం రాత్రి ఉద్రిక్తత నెలకొంది. అయితే, వైద్యసేవల్లో లోపం లేదని, గర్భసంచి పగిలి పసికందు ఉమ్మనీరు మింగడం వల్లే శిశువును కాపాడలేక పోయామని వైద్యులు చెబుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. సిద్దిపేట మండలం ఎల్లుపల్లి గ్రామానికి చెందిన నీల రాజు, సరిత దంపతులు. మూడోసారి గర్భం దాల్చిన సరిత.. ఏరియా ఆసుపత్రిలో చూపించుకుంటోంది. ఈ నేపథ్యంలో వైద్యులు సెప్టెంబర్ 5 ప్రసవం డేట్‌గా ఇచ్చారు. సోమవారం సరితకు కడుపునొప్పి రావడంతో ఉదయం 11 గంటలకు ఎంసీహెచ్‌కు తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించి కడుపు నొప్పి తగ్గడానికి మందులు ఇచ్చారు. మరోమారు సరితకు కడుపునొప్పి అధికం కావడంతో ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ శివలత అబ్జర్వేషన్‌లో ఉంచి, సాధారణ ప్రసవం కోసం ఎదురుచూశారు. అయితే, అంతలోనే గర్భసంచి పగిలి పసికందు బయటకు వచ్చి ఉమ్మనీరు మింగి శిశువు కడుపులోనే మృతి చెందిందని వైద్యులు చెబుతూ సర్జరీ ద్వారా శిశువు మృతదేహాన్ని బయటకు తీశారు. విషయం తెలుసుకున్న సరిత బంధువులు.. వైద్యుల నిర్లక్ష్యం వల్లే పసికందు చనిపోయిందని, సాధారణ ప్రసవం పేరుతో జాప్యం చేశారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు.



ఎంసీహెచ్ ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్న శిశువు బంధువులు

వ్యాక్సిన్ తీసుకోవాలని బలవంతం చేయం

జిల్లా వైద్యాధికారి మోజీరామ్ రాథోడ్

కోహీర్(జహీరాబాద్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ తీసుకోవాలని బలవంతం చేయబోమని జిల్లా వైద్యాధికారి మోజీరామ్ రాథోడ్ తెలిపారు. కోహీర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులతో సోమవారం ఆయన తేల్చి చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ఎంఆర్ వ్యాధి నిరోధక టీకా మందును ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. అయితే విద్యార్థులు వారి తల్లిదండ్రుల అభీష్టం మేరకే టీకా మందు వేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు టీకా మందు ఇప్పించడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా అభ్యంతర పత్రంపై సంతకాలు చేసి ఇచ్చారని నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబరు 24 తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని, వ్యాక్సిన్‌పట్ల సరైన అవగాహన కలిగిన తరువాతే ఇప్పించమని తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి సదస్సును ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు జిల్లా వైద్యాధికారి తెలిపారు. అనంతరం ఆయన కోహీర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, బిలాల్‌పూర్ మదర్సాను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆయనతోపాటు తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల వైద్యాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.



అభ్యంతర పత్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

ధ్యానంతో ప్రశాంతత, ఆరోగ్యం

పిరమిడ్ స్వామీజీ బ్రహ్మర్షి ఆనంద్‌పత్రీజీ

పుల్‌కల్(అందోల్): ధ్యానంతోనే ప్రశాంతత సాధ్యం అవుతుందని పిరమిడ్ వ్యవస్థాపకులు ఆనంద్ పత్రీజీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయిపాడ్ శివారులో పిరమిడ్(ధ్యానకేంద్రం)కు ఎమ్మెల్యే బాబుమోహన్‌తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం సింగూర్‌లోని వెంకటేశ్వర ఆలయ ఆవరణలో నిర్వహించిన ధ్యాన అవగాహన కార్యక్రమంలో స్వామీజీ మట్లాడుతూ..ధ్యానంతో మానసిక, ఆరోగ్య సమస్యలు రావన్నారు. మాంసాహారం మానేస్తే సమాజంలో హింస తగ్గుతుందన్నారు. అనేక అనారోగ్యాలకు మాంసం తినడమే కారణమన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాల పాటు ధ్యానం చేయాలని సూచించారు. దీనికి ప్రత్యేకమైన స్థలం ఉంటే మనం చేసే ధ్యానానికి మరో రెండు, మూడింతల మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. ఎమ్మెల్యే బాబుమోహన్ సతీమణి ఇందిరా మట్లాడుతూ..తాను 2001లో పిరమిడ్ ధ్యాన కేంద్రంలో చేరానని అప్పటి నుంచి తనకు మంచే జరుగుతుందన్నారు. ధ్యానం చేయడంతో మనిషికి ప్రశాంతతో పాటు ఆరోగ్యం బాగుటుందన్న విషయం తనకు స్వయంగా తన అనుభవంలో తెలిసిందన్నారు. ఎమ్మెల్యే బాబుమోహన్ మట్లాడుతూ..ప్రతీ రోజు తాను ఔటర్‌రింగ్‌రోడ్డు ఎక్కినప్పటి నుంచి దిగే వరకు ఖచ్చితంగా ధ్యానంలోనే ఉంటానన్నారు. ధ్యానంతో లాభాలు తప్ప నష్టం అంటూ ఉండదన్నారు. కార్యక్రమంలో పుల్‌కల్, అందోల్, అల్లాదుర్గం, మునిపల్లి, రాయికోడ్ మండలాల భక్తులు పాల్గొన్నారు.



పిరమిడ్‌కు శంకుస్థాపన చేస్తున్న స్వామీజీ, ఎమ్మెల్యే బాబుమోహన్

పిరమిడ్ నిర్మాణానికి శంకుస్థాపన...

మండలంలోని రాయిపాడ్‌లో ఒక ఎకరా విస్తీర్ణంలో చేపట్టిన పిరమిడ్ నిర్మాణానికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే బాబుమోహన్‌తో పాటు ఆయన సతీమణి ఇందిరా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ భూమిని విరాళంగా ఇచ్చిన రాంచందర్‌ను అభినందించారు.

డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి


నారాయణఖేడ్: పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించి, మౌలిక సదుపాయాలను కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెంకటి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థుల సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో హాస్టల్ సౌకర్యం కల్పించాలన్నారు. కళాశాల భవనం నిర్మించి ఏడాదే అవుతున్నా భవనం వర్షానికి వాటర్ లీక్ అవుతుందని, భవనం పనుల్లో నాణ్యత లోపించిందని ఆరోపించారు.



నారాయణఖేడ్: ఆదర్శ డిగ్రీ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41, 337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.


ప్రొకబడ్డీ లీగ్‌లో తలపడుతున్నమల్లేశ్

మొనగాడు


మల్లేశ్‌ను అభినందిస్తున్న జైపూర్ పింక్ పాంథర్స్ ప్రొకబడ్డి స్పాన్సర్ అభిషేక్‌బచ్చన్, ఐశ్వర్యారాయ్

శభాష్.. మల్లేశ్

- స్వయంకృషితో ఆటకు పదును
- కూత పెట్టాడంటే కోర్టు అదరాల్సిందే!
- పల్లె నుంచి జాతీయ స్థాయి వరకు..
- ప్రొకబడ్డీ లీగ్‌కు ఎంపికైన ఏకైక తెలుగోడు..
- కూలి చేసి ప్రయోజకుడిని చేసిన తల్లి
- కబడ్డీలో ప్రతిభతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం

హుస్నాబాద్:

హుస్నాబాద్ మండలం చౌటపల్లి కబడ్డీ క్రీడకు పెట్టింది పేరు. నిజానికి ఈ ఊళ్లో ఆడేందుకు మైదానం లేదు. శిక్షణ నిచ్చేందుకు కోచ్‌లు ఉండరు. ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ సున్నంతో కోర్టు తయారు చేసి సరదా తీర్చుకోవాల్సిందే. అలా సరదాగా ఆడిన కబడ్డీ నేడు జీవితానికి ఆదరువైంది. మట్టి కోర్టులో ఆడి.. గట్టి సత్తా గల క్రీడాకారునిగా నిలదొక్కుకుని జాతీయ స్థాయి నుంచి ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌ల వరకు రాణిస్తున్న ఈ ప్రాంత ఆణిముత్యం మల్లేష్. అంతే కాదు, కబడ్డీ కోటాలో ప్రభుత్వ కొలువు కూడా సంపాదించాడు.


చప్పట్లు కొడుతున్న అభిషేక్‌బచ్చన్, మల్లేశ్

మల్లేష్‌ది నిరుపేద కుటుంబం. గంగాధరి భద్రయ్య, సత్తెమ్మ దంపతుల నలుగురు సంతానంలో మల్లేష్ చిన్నవాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. కుటుంబపోషణ భారం తల్లి సత్తెమ్మపై పడింది. ఆమె రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దింది. అన్న శ్రీనివాస్ రెండేళ్ల క్రితం మృతి చెందాడు. తెలిసీ తెలియని వయసులో.. గ్రామంలో యువకులు సరదాగా ఆడుతున్న కబడ్డీని చూసి మల్లేష్ ఆ క్రీడ పట్ల ఆకర్షితుడయ్యాడు. సీనియర్ అటగాళ్లు పినికాశి రమేష్, తీగుళ్ల పోచయ్య, రమేష్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆట నేర్చుకున్న మల్లేష్ అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదవాడు.

నేషనల్ నుంచి ప్రొకబడ్డీ వరకు...

అండర్–19 నేషనల్ కబడ్డీ పోటీల్లో పాల్గొని మల్లేష్ తొలిసారి వెలుగులోకి వచ్చాడు. ఇంటర్మీడియట్ చదువుతూనే నేషనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని తన క్రీడా నైపుణ్యానికి పదును పెట్టుకున్నాడు. కబడ్డీ ఆటే ప్రాణంగా రోజూ ప్రాక్టీస్ చేస్తూ, హైదరాబాద్‌లోని సాయి కబడ్డీ అకాడమిలో చేరాడు. అక్కడే చదువుతో పాటు కబడ్డీలో మరింత తర్ఫీదు పొందాడు. అటు తరువాత చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, చెన్నై, మధురలో జరిగిన నాలుగు జూనియర్ నేషనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో నూ, హైదరాబాద్, కేరళ, తమిళనాడు, రాజ స్థాన్, కర్ణాటక సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లోనూ పాల్గొని మరింత పరిణితి సాధించాడు. అనంతరం గోవా, విశాఖపట్నం లో జరిగిన బీచ్ కబడ్డీ పోటీల్లో తన ప్రతిభను చాటాడు. బెంగళూరు, భూపాల్‌లో జరి**భైరయ్య**ని యర్ ఇండియన్ క్యాంప్‌లో ప్రాతినిథ్యం వహించాడు. ప్రొ కబడ్డీ పోటీలు మొదలు కావడంతో మల్లేష్ సెలబ్రిటీ హోదా దక్కించుకున్నాడు. 2014లో జరి గిన ఈ పోటీలలో బాలీవుడ్ హీరో అభిషేక్‌బచ్చన్ స్పాన్సర్‌గా ఉన్న జైపూర్ పింక్ పాంథర్స్ టీమ్‌లో చోటు దక్కించుకుని.. తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. మూడు సీ జన్లలో ఆడి రాణిం చాడు. దేశ వ్యాప్తంగా కబడ్డీపై క్రేజ్ పెంచిన ప్రొ కబడ్డీలో తెలుగు రాష్ట్రాల నుంచి మల్లేష్ ఒక్కడికే అవకాశం లభించింది. ఈ పోటీల్లో ఫస్ట్ సీజన్ విన్నర్‌గా మ ల్లేష్ నిలిచాడు. ప్రొ కబడ్డీ పోటీల్లో చూపిన నైపుణ్యానికి గాను 2015లో కబడ్డీ కోటా కింద కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగ అవకాశం లభించింది.

> కబడ్డి ఆయనకు ప్రాణం...
> నేషనల్ స్థాయి నుంచి ప్రొకబడ్డి లీగ్ వరకు...
> కబడ్డీ ప్రస్థానంలో మల్లేష్‌ది అందెవేసిన చెయ్యి
> కబడ్డీ కోటా కింద కమర్షియల్ టాక్స్ శాఖలో కొలువు సాధించిన మల్లేష్
> ఇదే గ్రామానికి చెందిన రేణుకా అదే కొవలో..


నేషనల్ కబడ్డీ పోటీల్లో ఆడుతున్న రేణుకా

ఈ పల్లె నుంచి మరో క్రీడాకారిణి

కబడ్డీలో పురుషులకు ధీటుగా మహిళా క్రీడాకారులూ తమ సత్తా చాటుతున్నారు. చౌటపల్లి గ్రామం నుంచి ఒకే ఇంటికి చెందిన ముడిగే సందీప్, బాబు, రేణుకలు కబడ్డీ క్రీడలో ఆరితేరుతున్నారు. వీరిది కడు నిరుపేద నేపథ్యం. చిన్నతనం నుంచి ఈ ముగ్గురూ సమయం దొరికినప్పుడల్లా ఖర్చుల కోసం కూలీ పనులకు వెళుతూ, చదువుతో పాటు క్రీడలో స్వతహాగా రాణిస్తున్నారు. 2017 నుంచి రేణుక కబడ్డీ క్రీడలో రాణిస్తోంది. రేణుక జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తన ప్రతిభను చాటుతోంది. అన్నలు సందీప్, బాబుల ప్రోత్సాహంతో నేషనల్ కబడ్డీ, ఖోఖో పోటీలలో తన ప్రతిభను ప్రదర్శించింది. కరీంనగర్ శాప్ నిర్వహించే కబడ్డీ అకాడమీకి ఎంపికై తనలోని కబడ్డీ నైపుణ్యానికి మరింత పదును పెట్టింది. లక్నో, బెంగళూరు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో తనదైన ముద్ర వేసింది. ఆరు జూనియర్, ఐదు సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది. లక్నోలో జరిగిన జూనియర్ ఇండియన్ క్యాంప్‌తో పాటుగా, సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీలలో రేణుక కెప్టెన్‌గా వ్యవహరించింది. డిగ్రీ పూర్తి చేసిన ఆమె, కాకతీయ యూనివర్సిటీలో బీపీఈడీ (బ్యాచలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) పూర్తి చేసి, ప్రస్తుతం ఓయూ క్యాంపస్‌లో ఎంపీఈడీ (మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) కోర్సు చదువుతోంది.



గెలుపు ఆనందంతో కేరింతలు కొడుతున్న జైపూర్ ప్రొకబడ్డీ టీమ్

ప్రొకబడ్డీ లీగ్ ఆడడం అదృష్టం



మాది నిరుపేద కుటుంబం. నా తల్లి కూలీనాలీ చేసి నన్ను ప్రయోజకున్ని చేసింది. సీనియర్ క్రీడాకారుల స్ఫూర్తితో నేను ఈ స్థాయికి ఎదిగాను. చిన్న పల్లె నుంచి వచ్చిన నాకు ప్రొ కబడ్డీ లీగ్ పోటీల్లో ఆడే స్థాయికి ఎదగడం నా అదృష్టం. గ్రామస్తులు, స్నేహితులు ఎంతోగానో ప్రోత్సహించారు. స్పోర్ట్స్ కోటాలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగ అవకాశం రావడం నాలోని క్రీడా నైపుణ్యానికి లభించిన కానుక. క్రీడలను నమ్ముకుంటే భవిష్యత్ ఉంటున్నదనడానికి నేనే నిదర్శనం. ఈ సీజన్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ టీమ్‌లో అక్కడి స్థానికులకే అవకాశం కల్పించారు. ఇక్కడి తెలుగు టైటాన్స్ మాత్రం నాన్ లోకల్ వారికి చోటు కల్పించి ఏదో కారణాలతో ఇక్కడి వారిని పక్కకు పెట్టడం బాధాకరం. పల్లెల్లో ఎందరో క్రీడాకారుల ప్రతిభ మరుగున పడిపోతోంది. అటువంటి వారిని వెలికి తీయడానికి క్రీడా పోటీలు ఉపయోగపడాలి. మన తెలుగు వారికి టైటాన్స్‌లో ప్రాతినిథ్యం కల్పించాలి. – గంగాధరి మల్లేశ్

ఆడుతూ.. ఆడిస్తూ!

> నేడు జాతీయ క్రీడాదినోత్సవం

- పాలనలోనూ రాణిస్తూ..
- బాల్‌బ్యాడ్మింటన్‌లో ప్రతిభ
- మరెందరికో శిక్షణ
- ఎంపీటీసీగానూ సేవలు

మిరుదొడ్డి(దుబ్బాక):

పేదరికం అడ్డు పడుతున్నా చదువును కొనసాగిస్తూ.... కుటుంబ సమస్యలు వెంటాడుతున్నా క్రీడల్లో ప్రతిభను చాటుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాల్‌బాడ్మింటన్‌లో తనదైన శైలిని కనబరుస్తూనే, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలు పంచుకుంటున్నాడో యువకుడు. సంకల్ప బలం ముందు ఏదైనా తలొంచాల్సిందేనంటూ ఒకపక్క బాల్‌బ్యాడ్మింటన్‌లో రాణిసూ‌నే మరెందరినో క్రీడాకారులకు శిక్షణనిస్తూ, మరోపక్క ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజాప్రతినిధిగా రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు గొట్టం పేదరికం వెంటాడుతున్నా తనలోని క్రీడా స్ఫూర్తిని పది మందికి పంచుతూ మంచి క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నాడు.

పేదరికాన్ని జయించి..

మిరుదొడ్డికి చెందిన గొట్టం నర్సవ్వ, లింగయ్యల కుమారుడు భైరయ్య. టెన్త్ చదివే సమయంలోనే మండల, డివిజన్, జిల్లా స్థాయి బాల్‌బాడ్మింటన్‌లో రాణించాడు. అదే సమయంలో తండ్రి లింగయ్య, అన్న సత్తయ్య కొద్ది రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కుటుంబ భారమంతా భైరయ్యపై పడింది. ఒక పక్క కుటుంబ పోషణ కోసం కూలీ నాలీ, పార్ట్ టైం జాబ్ చేస్తూ తల్లిని, చెల్లిని పోషించాడు. తన ప్రతిభకు గుర్తింపునిచ్చిన బాల్ బాడ్మింటన్‌లో ఇప్పటికీ రాణిస్తున్నాడు. సంగారెడ్డిలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో 1999, 2000 సంవత్సరంలో జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భైరయ్య టీం మొదటి బహుమతి అందుకుంది. దీంతో భైరయ్య జిల్లా జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. 2001లో కెప్టెన్‌గా నియమించారు. వరుసగా 2003, 04, 05, 06 వరకు అప్పటి ఉమ్మడి రాష్ట్ర స్థాయి విజయనగరం జిల్లాతో పాటు, కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొని విజయదుందుభి మోగించి అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లాకు తమమానికంగా నిలిపాడు. 2002లో నిజామాబాద్ జిల్లా గిరిరాజా డిగ్రీ కాలేజీలో జరిగిన టోర్నమెంట్‌లో జిల్లాను విజేతగా నిలిపాడు. ఉమ్మడి మెదక్ జిల్లాను విజేతగా నిలిపిన భైరయ్యను ఉస్మానియా యూనివర్శిటీ స్థాయి జోన్ బాల్ బ్యాడ్మింటన్ ఫోర్త్ బాల్ బ్యాడ్మింటన్‌లో రాణిస్తూ ఎన్నో బహుమతులను కైవసం చేసుకున్నాడు.


అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పిచ్చయ్యతో భైరయ్య

'పిచ్చయ్య స్ఫూర్తి'తో ....

అప్పటికే ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో బాల్ బాడ్మింటన్‌లో రాణిస్తున్న భైరయ్య హైదరాబాద్‌లో జరుగుతున్న టోర్నీ క్రీడాత్సవాలకు హాజరైన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పితామహుడు పిచ్చయ్యను కలుసుకున్నాడు. ఈ క్రీడలో ఎలా రాణించాలో ఆయన వద్ద సలహా సూచనలు అందిపుచ్చుకున్నాడు. పిచ్చయ్య స్ఫూర్తితో తను ఎంచుకున్న క్రీడా రంగంలో రాణిస్తూనే, ఆసక్తి కలిగిన యువకులను, విద్యార్థులను గుర్తించి మిరుదొడ్డిలోనే శిక్షణ ఇస్తూ రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్నాడు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా...

రాష్ట్ర స్థాయికి మంచి క్రీడాకారులను తయారు చేస్తున్న భైరయ్య ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకమయ్యారు. జిల్లా క్రీడాకారుల సెలక్షన్ కమిటీలో కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్ర స్థాయికి ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులను ఎంపిక చేయడంలో నిమగ్నమవుతున్నాడు.


గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా శిక్షణ ప్రారంభంలో...

ప్రజాప్రతినిధిగా....

భైరయ్య 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ (టీఆర్‌ఎస్) అభ్యర్థిగా బరిలో నిలిచాడు. సంపన్నుల మధ్య పేదరికంతో ఎంపీటీసీ అభ్యర్థిగా నిలిచిన భైరయ్య వైపే ఓటర్లు మొగ్గు చూపారు. ఫలితంగా తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి సంక్షేమ పథకం అమలు కావడానికి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తుంటాడు. మండల సర్వసభ్యసమావేశాల్లో పాల్గొంటూ, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నాడు.


ఉమ్మడి జిల్లా క్రీడాకారుల సెలెక్షన్ కమిటీ సభ్యులతో భైరయ్య

సంకల్పం ముందు సమస్యలు చాలా చిన్నవి

సంకల్పం ముందు సమస్యలు చాలా చిన్నవిగా భావిస్తాను. పేదరికం వెంటాడుతున్నా ప్రతిభ ముందు పేదరికం బలాదూర్. నాలోని క్రీడాకారున్ని గుర్తించిన మా గురువు పీఈటీ పృథ్వీరాజ్ సారు, నా వెన్నంటి ఉన్న మంంజీర యూత్ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉంది. రాజకీయంగా దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చొరవ, సలహాలు, సూచనలతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాను. ఇప్పటికి కూడా బాల్ బాడ్మింటన్ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులను తయారు చేస్తున్నాను.

– గొట్టం భైరయ్య, ఎంపీటీసీ, బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు, మిరుదొడ్డి




భైరయ్య వద్ద శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

జాతీయ స్థాయి టోర్నీకి ఎంపికయ్యా....



భైరయ్య వద్ద బాల్ బాడ్మింటన్‌లో శిక్షణ పొందాను. ఆయన వద్ద తీసుకున్న శిక్షణ ఎంతో దోహదం చేసింది. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర , జాతీయ టోర్నీకి ఎంపికయ్యాను. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొన్నాను. త్వరలో జమ్మూ కశ్మీర్‌లో అండర్ 17 విభాగంలో జరిగే జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొనబోతున్నాను.

– పెద్దమాతరి తరుణ్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, మిరుదొడ్డి.

ఈ గబ్బర్‌సింగ్ పరుగులో 'కింగ్'



> రాష్ట్రస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థి
> జాతీయస్థాయిలోనూ రాణిస్తున్న వైనం

మెదక్‌జోన్: ఓ గిరిజన విద్యార్థి పరుగులో దూసుకుపోతున్నాడు. రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన ఆ విద్యార్థి జాతీయస్థాయి పరుగు పం దెంలో ఐదో స్థానంలో నిలిచాడు. దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నాడు. టేక్మాల్ మండలం అచ్చన్నపల్లి తం డాకు చెందిన లంబాడి లక్ష్మి, బిక్యా దంపతుల మూడో సంతానం గబ్బర్‌సింగ్ పాపన్నపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువు తున్నాడు. గబ్బర్ సింగ్‌కు చిన్నప్పటి నుంచి పరుగంటే అమితమైన ఇష్టం ఎంతటి పందెమైనా అలవోకగా పరుగు తీసేవాడు. ఎలకుర్తి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న క్రమంలో ఇతడిని గమనించిన పీఈటీ అథ్లెటిక్స్ వైపునకు మళ్లించారు. నిత్యం గంటపాటు గబ్బర్ సింగ్ ను గ్రౌండ్‌లో వంద నుంచి వెయ్యి మీటర్ల వరకు పరుగెత్తించేవారు. కీలక అంశాలను నేర్పించారు. పీఈటీ చెప్పిన అంశాలను తూచాతప్పకుం డా పాటించిన విద్యార్థి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నాడు. రెండు సంవత్సరాలుగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, విజయవాడ, గచ్చిబౌళి సహా 15 జిల్లాల్లో జరిగిన మూడు, ఐదు కిలోమీటర్ల పరుగుపందాల్లో పాల్గొన్నాడు. 2016 గచ్చిబౌలిలో మూడు కి లోమీటర్ల పరుగు పందెంలో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు. గతేడాది పూణే, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీల్లో నాలుగు, ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పలు పోటీల్లోనూ పతకాలను సాధించాడు.

శిక్షణతో ముందుకు

పదో తరగతి వరకు పీఈటీ నేర్పిన మెలకువలతో పరుగులో రాణిస్తున్న గబ్బర్‌సింగ్ 2015 సంవత్సరంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలోని క్రీడా పాఠశాలలో శిక్షణ పొందుతున్నాడు. శిక్షకుల సూచన మేరకు నిత్యం రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లాంటి క్రీడల్లో నైపుణ్యం పెంచుకుంటున్నాడు. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించి దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు గబ్బర్‌సింగ్ తెలిపాడు.

- జాతీయ స్థాయిలో రాణించిన తరుణ్
- 12 సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన వైనం

ఆల్ రౌండర్


తరుణ్ (ఫైల్)

జోగిపేట(అందోలు): అందోలు గ్రామానికి చెందిన తరుణ్ అనే క్రీడాకారుడు (ఆల్‌రౌండర్) జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాణించాడు. 2016వ సంవత్సరం డిసెంబర్‌లో చత్తీస్‌ఘడ్, 2017వ సంవత్సరంలో మహారాష్ట్రలోని ముంబైలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్నాడు. ఈ క్రీడాకారుడు కోర్ఫ్‌బాల్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను కనబరచి బహుమతులను సంపాదించాడు. చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ఆసక్తితో ఉన్న తరుణ్ పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుల వద్ద ప్రత్యేక శిక్షణ పొంది.. మంచి ప్రావీణ్యత సంపాదించాడు. మండల, జిల్లా స్థాయిల్లో రాణిస్తున్న తరుణ్‌ను క్రీడలపట్ల ఉన్న ఆసక్తిని గమనించి.. గుర్తించి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. దీంతో జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికై ఆయా జిల్లాల్లో మంచి ప్రతిభను కనబరచడంతో రెండుసార్లు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్రంలోని కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 12 సార్లు పాల్గొని బహుమతులను సాధించాడు. ఈ పోటీల్లో తరుణ్ ఆల్‌రౌండ్ ప్రతిభను చాటారు. కబడ్డీ, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్లలో పాల్గొన్నాడు.

తైక్వాండోలో రాణిస్తున్న ధనుష్‌గౌడ్

అంతర్జాతీయస్థాయిలో పేరు తెచ్చుకోవాలన్న ఉత్సాహంతో ముందడుగు


ధనుష్‌గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాష్ట్ర, జాతీయ స్థాయి తైక్వాండో కరాటేలో ధనుష్‌గౌడ్ రాణిస్తున్నారు. భెల్ టౌన్‌షిప్‌కు చెందిన ధనుష్‌గౌడ్ ప్రస్తుతం మాదాపూర్ లోని ఆర్వెన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ధనుష్ తండ్రి సతీష్‌గౌడ్ తైక్వాండో శిక్షకుడు కావడంతో ఆయనకు చిన్ననాటి నుంచి ఎక్కువ మోజు ఉండేది. అందులో భాగంగానే ధనుష్ మూడో ఏట నుంచే కరాటే నేర్చుకోవడం ప్రారంభించాడు. ప్రస్తుతం రెండో బ్లాక్ డాన్‌ను సాధించి రాష్ట్ర స్థాయిలో ఆ యువకుడు ముందుకు సాగుతున్నాడు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో 15 మెడల్స్ సాధించాడు. జాతీయస్థాయిలో ఆరు ఈవెంట్లలో పాల్గొనగా అందులో రెండింటిలో విజయం సాధించాడు. ఈ ఏడాది జూలైలో డిల్లీలో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఇందులో 17 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా ఒలంపిక్‌లో పాల్గొని బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో శిక్షణ తీసుకుంటున్నాడు. ఉదయం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు శిక్షణ తీసుకుంటున్నాడు. విద్యాబుద్ధులకు ఎలాంటి ఆటంకం కాకుండా ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ధనుష్‌గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని స్థానిక యువకులు సైతం కరాటేలో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ధనుష్‌గౌడ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునేలా కఠోర శిక్షణ తీసుకుంటున్నానని తెలిపారు. తన తండ్రి సతీష్‌గౌడ్ ఇచ్చిన శిక్షణతో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

‘ప్రజావాణి’కి గ్రహణం

సమయపాలన పాటించని అధికారులు

రేగోడ్(మెదక్): ప్రజా సమస్యల పరిష్కారం దిశగా జిల్లా కలెక్టర్ భారతీహోళికెరి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలు తెలిపే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి గ్రహణం పట్టుకుంది. ఉన్నతాధికారుల ఆదేశాలను ఇక్కడి అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. కార్యక్రమంపై కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మండల కేంద్రమైన రేగోడ్ తహసీల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్, ఎంఈఓ అశోక్ కుమార్, ఏఈఓ వినిత్ మాత్రమే హాజరయ్యారు. 11:20 గంటలకు ఏపీఎం సాయిలు, 11:35 గంటలకు మెదక్ డీపీఓ, మండల ప్రత్యేకాధికారి హనోక్, ఈఓపీఆర్‌డీ బన్సీలాల్ హాజరయ్యారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం. సమయపాలన పాటించకుండా ఎవరికివారే యమునా తీరే అన్న చందంగా ప్రజావాణికి రావడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా యంత్రాంగం మండలంపై పర్యవేక్షణ లేకపోవడం.. తెలిసినా పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. కేవలం ఐదు శాఖల అధికారులు మాత్రమే హాజరైనా మిగతా అధికారులు హాజరు కాలేదు. కలెక్టర్ స్పందించి సమయపాలన పాటించని అధికారులు, ప్రజావాణికి డుమ్మాకొట్టిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఆర్.ఇటిక్యాలలో మరుగుదొడ్ల నిర్మాణం పనులను చూసుకుని ప్రజావాణికి వచ్చానని మెదక్ డీపీఓ, మండల ప్రత్యేకాధికారి హనోక్ తెలిపారు. ప్రజావాణిలో దరఖాస్తులు రాలేవని తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్ తెలిపారు.



ఉదయం 11:35 గంటలకు వచ్చిన మరికొందరు అధికారులు

ఎవరికి వారే యమునా తీరే!

హవేళిఘణాపూర్(మెదక్): ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా మారింది ప్రజవాణి కార్యక్రమం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ భారతీహోళికేరి రాష్ట్రంలోనే మొదటి సారిగా మండలాలవారీగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు మొక్కుబడిగా వస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం హవేళిఘణాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల అధికారులు సెల్‌ఫోన్లు, ముచ్చట్లలో బీజీగా ఉండిపోయారు. ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. దీంతో అధికారులు మాట–ముచ్చట–సెల్‌ఫోన్‌లో సంభాషణలతో బీజీగా గడిపారు.

ఇప్పటి వరకు 6 దరఖాస్తులు

హవేళిఘణాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూలై 24వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు మొత్తం 6 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో నాలుగు దరఖాస్తులు రెవెన్యూ శాఖ, ఒకటి పొల్యూషన్, మరొటి ఆర్‌టీసీకి సంబంధిచినవి. మూడు దరఖాస్తులు పరిష్కారం కాగా మరో మూడు దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోలేదు.



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

రైతును రాజు చేస్తాం

- లక్షా 75 వేల మంది రైతులతో సమన్వయ సమితుల ఏర్పాటు
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి


రామాయంపేట(మెదక్): రాష్ట్రంలో లక్షా 75 వేల మంది రైతులతో కలిపి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కులమత భేదం లేకుండా రైతులంతా ఇందులో సభ్యులుగా ఉంటారన్నారు. రైతును రాజు చేస్తామన్నారు. రైతు పండించిన పంట ఉత్పత్తులకు తానే గిట్టుబాటు ధర నిర్ణయించుకునే స్థితికి చేరుకోవాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు. రాష్ట్రంలో రూ.43 వేల కోట్లతో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. గ్రామాలు ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సెప్టెంబర్ 15 నుంచి రెవెన్యూ రికార్డుల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రైతు దీనావస్థలో ఉన్నాడన్నారు. త్వరలో నాయీబ్రాహ్మణులకు మోడ్రన్ సెలూన్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు జితేందర్‌గౌడ్, కోనాపూర్ ఎంపీటీసీ సంజివరెడ్డి, గ్రామ సహకార సంఘం ఉపాధ్యక్షుడు హరికిషన్ తదితరులున్నారు.

నేడు ఖేడ్‌లో జాబ్‌మేళా

సిర్గాపూర్(నారాయణఖేడ్) : నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు సిర్గాపూర్ టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు, ఎంపీటీసీ సంజీవ్‌రావు సోమవారం తెలిపారు. టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. పదో తరగతి పాసైన వారికి అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఫుడ్ అండ్ బేవరేజ్ స్టీవార్డ్ కోర్సు, పది, ఇంటర్ వారి రిటైల్ అసోసియేట్, బీపీఓ కోర్సులు, డిగ్రీ వారికి బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, ఆటో సేల్స్ కన్సల్టెంట్ కోర్సులను అందించి వందశాతం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటారని చెప్పారు. 12, 13 వారాలు, 45 రోజులతో కోర్సులు ముగుస్తాయన్నారు. బయోడేటా, ఆధార్‌కార్డు, సర్టిఫికెట్లు తీసుకురావాలని కోరారు.

పెద్దశంకరంపేట(మెదక్): నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంగళవారం నారాయణఖేడ్‌లో మెగా జాబ్‌మెళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయరామ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మెళా నిర్వహిస్తారని చెప్పారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

రోడ్డుపై విరిగిపడిన భారీ వృక్షం



కాయిదంపల్లి గ్రామ శివారులో రోడ్డుపై విరిగిపడిన చెట్టు



రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు

మూడు గంటల పాటు రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

అల్లాదుర్గం(మెదక్): రోడ్డుపై చెట్టు విరిగి పడటంతో మూడు గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిన సంఘటన అల్లాదుర్గం మండలం కాయిదంపల్లి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. హైదరాబాద్–అకోలా రహదారిపై భారీ మర్రి వృక్షం విరిగిపడింది. దీంతో మూడు కిలోమీటర్ల దూరం వాహనాలు రెండు వైపులా నిలిచిపోయాయి. అల్లాదుర్గం ఎస్‌ఐ మహ్మద్ గౌస్ సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో చెట్టు తొలగించారు. ట్రాఫిక్ క్లియరెన్స్ చేశారు. మూడు గంటల తర్వాత వాహనాలు వెళ్లాయి. జాతీయ రహదారి కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

పనిచేసే వారినే ఎన్నుకోవాలి

విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశ్



మాట్లాడుతున్న ప్రకాశ్

రామాయంపేట(మెదక్): విద్యుత్ కార్మిక సంఘం ఎన్నికల్లో పని చేసే వారినే ఎన్నుకోవాలని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి రామాయంపేట వచ్చిన ఆయన స్థానిక సబ్ స్టేషన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు సంబంధించి ఏపని కావాలన్నా తమ సంఘంతోనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో టీఎస్ఎస్‌పీయూసీఎల్ కంపెనీ రాష్ట్ర కోశాధికారి వొరం సత్యనారాయణ, రీజినల్ ఉపాధ్యక్షుడు పంచాల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు అక్కల బాలయ్య, ఇతర సంఘాల సభ్యులు మహేందర్, స్వామి, కుమార్, శేఖర్, సురేందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జాక్టో ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



జాక్టో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. స్థానిక ఆర్‌అండ్ బీఅతిథి గృహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్షా ఇరవై వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగులు సీపీఎస్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం వీరికి భరోసాలేదన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రణీద్, మధుసూదన్, సత్యనారాయణ, శ్రీరాములు, నాగేశ్వర్‌రావు, శశి కుమార్, విజయనిర్మల పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ చేపట్టాలి

మెదక్ జేసీ సురేష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సురేష్‌బాబు

కొల్చారం(నర్సాపూర్): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జిల్లా అధికారులు నిర్దేశించిన ప్రకారం హరితహారం ద్వారా మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యత చేపట్టాలని మెదక్ జాయింట్ కలెక్టర్ సురేష్‌బాబు అన్నారు. సోమవారం కొల్చారం ఎంఆర్‌సీ కార్యాలయంలో హరితహారం, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణపై ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈఓ నీలకంఠం అధ్యక్షతన జరిగిన సమావేశానికి జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ నీలకంఠం మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 7,896 మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించుని 1,526 మొక్కలు నాటామన్నారు. జేసీ మాట్లాడుతూ పాఠశాల ఆవరణల్లోనే కాకుండా గ్రామంలో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ వామనరావు, తహసీల్దార్ రమేష్, ఎంఆర్‌సీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

2013 చట్టం ప్రకారం భూసేకరణ చేయాలి



వేములఘాట్‌లో కొనసాగుతున్న దీక్షలు

తొగుట(దుబ్బాక): 2013 చట్టం ప్రకారం కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మించేందుకు భూసేకరణ చేయాలని వేములఘాట్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు 450వ రోజుకు చేరాయి. సోమవారం దీక్షల్లో కె.సురేష్, ఎం.కృష్ణారెడ్డి, ఎస్.సతీష్‌గౌడ్, పి.రాజు, ఎస్.రజినికాంత్, డి.కరుణాకర్ పాల్గొన్నారు.

టీసీపీఎస్ఈఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్



బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్(టీసీపీఎస్ఈఏ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా గుండారం పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు పాము చంద్రశేఖర్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, చేరాల తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతికి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

1న పెన్షన్ విద్రోహదినం


వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సిద్దిపేటలో నిర్వహించనున్న పెన్షన్ విద్రోహదినం కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బెజ్జంకిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఆయన విడుదల చేశారు. టీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్, ఎంఈఓ పావని, డీటీఎఫ్ మండల బాధ్యులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రఘునందనాచారి, నర్సయ్య, ఓదయ్య, రవి, ఐలయ్య, వనిత, రేవతి, అరుణశ్రీ, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

‘మిషన్ భగీరథ’తో కష్టాలు


- ఆకునూరులో నెల రోజులుగా తాగునీటి సరఫరా బంద్
- పైపులైన్ నిర్మాణం అస్తవ్యస్తం
- పట్టించుకోని అధికారులు

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో మండలంలోని ఆకునూరు గ్రామంలో తాగునీటి కటకట మొదలైంది. గ్రామాన్ని ఆనుకుని ఉన్న వాగు నుంచి తాగునీటిని సరఫరా చేసేవారు. మిషన్ భగీరథ పథకం రావడంతో గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన పైపులైన్లను పూర్తిగా ధ్వంసం చేశారు. మిషన్ భగీరథ పథకం ముఖ్య ఉద్దేశం గ్రామంలోని ప్రతి ఇంటికీ శుద్ధమైన గోదావరి జలాలను అందించాలని... ఇక్కడ అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఆకునూరు మేజర్ గ్రామ పంచాయతీలో 12 వార్డులకు తాగునీటిని సరఫరా చేసేందుకు గతంలో పైపులైన్ వేశారు. మిషన్‌భగీరథ పథకం రావడంతో కాంట్రాక్టర్ గ్రామంలో ఇంటింటికీ శుద్ధి జలాలు సరఫరా చేసేందుకు నూతన పైపులైన్ వేయాల్సి వచ్చింది. పాత పైపులైన్‌కు ఆటంకం కలిగించకుండా నూతన పైపులైన్ వేయాలనే నిబంధనలను పట్టించుకోకుండా


నల్లా దగ్గర నీళ్లను పట్టుకుంటున్న దృశ్యం

కాంట్రాక్టర్ ఇష్టారీతిన వ్యవహరించారు. పాత పైపులైన్లు ధ్వంసం కావడంతో గ్రామ పంచాయతీ తాగునీటి సరఫరాను నిలిపివేసింది. మిషన్‌భగీరథ నీరు రాక, గ్రామ పంచాయతీ వారు తాగునీరు సరఫరా చేయకపోవడంతో ప్రజలు తాగు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. మిషన్‌భగీరథ ట్యాంకులను నింపి గ్రామంలో సరఫరా చేయడానికి కాంట్రాక్టు కంపెనీ వారు నియమించిన ఉద్యోగి సకాలంలో నీటిని విడుదల చేయడం లేదు. గతంలో ఉన్న నీటి సరఫరా పద్ధతి బాగుండేదని, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మిషన్‌భగీరథతో తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సమస్యను ఎవరికి చెప్పాలో తెలియక వ్యవసాయ బావుల నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌ను వివరణ కోరగా గతంలో వేసిన పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తే సమస్య ఉండేది కాదన్నారు. సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడుతోందన్నారు. పాత లైన్ల ద్వారా సరఫరా చేయాలని ఆదేశించామన్నారు.

పట్టించుకుంటలేరు..



ఎమ్మెల్యే సారు, సర్పంచ్, ఎంపీటీసీలు, పెద్ద సార్లు ఎవ్వరూ పట్టించుకుంటలేరు. మా గ్రామంలో మాత్రం మంచి నీటికి ఇబ్బంది పడుతున్నం. సార్లు పట్టించుకోవాలే.

– జంగిటి నాగలక్ష్మి

పగలగొట్టిండ్రు

ఇంతకుముందు వాగు నీరు వచ్చేది. మిషన్‌భగీరథ పథకం వచ్చినంక గుంతలు తవ్విండ్రు. పాత పైపులను పగలగొట్టిండ్రు. దాంతో ఊర్లో నీళ్లు సరిగ్గా వస్తలేవు. నీళ్లు వచ్చేట్లు చేయాలి.

– బోయిని మల్లేశం

కట్టపై మొరం పోయాలి

క్వాలిటీ కంట్రోల్ ఈఈ మధుసూదన్‌రావు

హుస్నాబాద్‌రూరల్: గాంధీనగర్ తక్కళ్ల కుంట కట్ట పనుల నాణ్యత లోపంపై ఐబీ క్వాలిటీ కంట్రోల్ ఈఈ మధుసూదన్‌రావు ఐబీ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ‘కుంట కట్టకు గండ్లు పడే ప్రమాదం’ అనే శీర్షికన సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కుంటకట్ట వద్దకు పోయి పనులను పరిశీలించారు. మామూలు వర్షానికే గండ్లు పడ్డాయని, కట్టపై మొరం పోయలేదని, కాంట్రాక్టర్ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులకు మెరుగులు దిద్దారని ఉపసర్పంచ్ గద్ద సంధ్యామహేందర్, జాగిరి రాజు అధికారులకు వివరించారు. కుంటకట్టకు గండ్లు పడ్డ చోట మళ్లీ పనులు చేయిస్తామని, కట్ట వెడల్పు చేసి మొరం పోసిన తర్వాతనే పనులను పరిశీలించి పనుల రికార్డు చేస్తామని అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వీరి వెంట క్వాలిటీ కంట్రోల్ డీఈ మోహన్‌రావు, ఐబీ డీఈ విద్యాసాగర్, ఏఈ శ్రీధర్ తదితరులు ఉన్నారు.



తక్కళ్లకుంట కట్ట పనులను పరిశీలిస్తున్న ఈఈ మధుసూదన్‌రావు

బీఎన్ఆర్‌కే మహాసభను విజయవంతం చేయాలి

తొగుట(దుబ్బాక): సిద్దిపేటలో సెప్టెంబర్ 4న నిర్వహించనున్న భవన నిర్మాణ రంగాల కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కృష్ణ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎందరికో ఇండ్లు నిర్మించి అందిస్తున్న కార్మికులకు ఉండేందుకు ఇళ్లు లేక గుడిసెల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణంలోని విఆర్ గార్డెన్‌లో ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు జరిగే మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆత్మీయ అభినందన సభ పోస్టర్ ఆవిష్కరణ



సిద్దిపేట జోన్: ఇబ్రహీం పట్టణంలో రాష్ట్ర స్థాయి ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న ఆత్మీయ అభినందన సభ పోస్టరును సంఘం ప్రతి నిధులు సోమవారం రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. సిద్దిపేటలోని ఆయన నివాస గృహంలో అసోసియేషన్ నాయకులు బాల్‌రాజు ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని మంత్రిని కోరారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.24 లక్షలు

కొమురవెల్లి: మల్లికార్జునస్వామి ఆలయంలో మొత్తం హుండీలను లెక్కించగా నగదు రూ.24 లక్షల 12 వేలు 472 ఆదాయం వచ్చింది. సోమవారం ఆలయ ముఖమండపంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు మొత్తం హుండీలను లెక్కించారు. ఈఓ రామకష్ణరావు, పరిశీలకులు దేవాదాయ ధర్మదాయశాఖ జేవీఓ అంజనీదేవి, నాచగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓ కె.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. మల్లన్న హుండీ ఆదాయం రూ. 24 లక్షల 12 వేలు 472 వచ్చింది. మిశ్రమ బంగారు ఆభరణాలు 90 గ్రాముల 900 మిల్లీలు, మిశ్రమ వెండి ఆభరణాలు 4 కిలోల 850 గ్రాములు, 39 విదేశీ కరెన్సీ నోట్లు, 900 కిలోల బియ్యం వచ్చాయి. రూ.33,500 రద్దయిన పాత ఐదు వందల నోట్లు , వెయ్యి పాత నోట్లు వచ్చాయి. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది వైరాగ్యం జగన్, బత్తిని పోశయ్య, బి.అంజయ్య, ఏఈ ప్రతాప్, ఎం.నర్సింహులు, ఎం.పోశయ్య, సార్ల విజయ్‌కుమార్, సార్ల కనకయ్య, హైమత్, కొండ శ్రీనివాస్, సిరిసిల్లా జిల్లా శ్రీసాయి సేవా సమితి మహిళలు పాల్గొన్నారు.

ఆదివారం బుకింగ్ ఆదాయం రూ.2 లక్షలు

కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం బుకింగ్ ఆదాయం రూ.2 లక్షల 66 వేల749 ఆదాయం వచ్చింది. స్వామిని భక్తులు దర్శించుకోవడంతో దర్శనాల బుకింగ్, స్వామి లడ్డు ప్రసాదాలు కొనుగోలు చేయడంతో లడ్డు ప్రసాదాల విక్రయాల బుకింగ్ ఆదాయం, స్వామికి భక్తులు పట్నాలు వేసి బోనాలు సమర్పించడానికి ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు సోమవారం తెలిపారు.


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు



వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

'కోర్టు స్టే ఉల్లంఘించి టవర్ల పనులు'

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి

సిద్దిపేటరూరల్: మండలంలోని చిన్న గుండవెల్లి శివారులో సోలార్ హై టెన్షన్ విద్యుత్ టవర్ల పనులను అనుమతుల్లేకున్నా స్థానిక ఎస్సై అండతో కొనసాగిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి ఆరోపించారు. పొలాల్లోంచి నిర్మిస్తుండడంతో రైతులు కోర్టు ద్వారా స్టే ఆర్డర్ తెచ్చుకున్నారని తెలిపారు. సోమవారం పనులు జరుగుతున్న ప్రాంతాన్ని నరోత్తంరెడ్డి సందర్శించారు. రైతులకు పరిహారం చెల్లించలేదన్నారు. పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పనులు ఇలాగే కొనసాగితే రెండు మూడు రోజుల్లో రూరల్ పోలీస్‌స్టేషన్ ముట్టడిస్తామన్నారు. ఆయన వెంట జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జిల్లెల్ల రమేశ్ గౌడ్, మండలాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, తదితరులు ఉన్నారు.

టై, బెల్టుల పంపిణీ

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలకు చెందిన అల్లం శ్రీనివాస్ తన కుమారుడు ప్రశాంత్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక బాలికల పాఠశాలలో విద్యార్థినులకు టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు మంజుభార్గవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. సర్పంచ్ అరుణ, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నర్సింగరావు, ఎంఈఓ రాములు, ఉపసర్పంచ్ కొండయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

చేర్యాల(సిద్దిపేట): ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. దొమ్మాట క్రాస్ రోడ్డు సమీపంలో తీగలు చేతికందే ఎత్తులో ఉన్నాయన్నారు. పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

రేషన్ డీలర్‌పై చర్యలకు వినతి

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని కల్లెపెల్లిలోని రేషన్ దుకాణంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు నరేందర్‌రెడ్డి, ముత్తయ్య, పరశురాం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.



తుప్పు పడుతున్నాయ్

ఏరియా ఆసుపత్రిలో అధికారులు, డాక్టర్ల కోసం గతంలో పనిచేసిన వాహనాలు ప్రస్తుతం తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. చిన్నపాటి మరమ్మతులు చేయిస్తే నడిచే వాహనాలను పట్టించుకోవడం లేదు. అధికారులు వాటిని వేలం వేస్తే ఆదాయం సమకూరుతుందని పలువురు పేర్కొన్నారు.

–స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సాక్షి, సిద్దిపేట

సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గాగిల్లాపూర్‌లో సోమవారం పలు అభివృద్ధి పనులు, సీసీ కెమరాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.30లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం భవనాన్ని సత్వరమే నిర్మించాలని సూచించారు. శనిగరం ప్రాజెక్టు నుంచి మండలానికి రూ.20లక్షలతో కాల్వలు పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘం భవనానికి రెండు గుంటల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన టీఆర్ఎస్ నాయకుడు అన్నాడి సత్యనారాయణరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ సైదులు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు భూమయ్య, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



భవనానికి శంకుస్థాపన చేస్తున్న రసమయి

2019 ఎన్నికల్లో జగనే ముఖ్యమంత్రి

సిద్దిపేట టౌన్: 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తప్పక విజయం సాధిస్తారని, నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, విచ్చలవిడిగా డబ్బులు పంచి గెలించిందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా నాయకులు మేదరి విజయ్, కొండా రాజలింగం అన్నారు. సోమవారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. సమావేశంలో నాయకులు వంగరి నారాయణ, అల్లాడి రాజశేఖర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ


కొమురవెల్లి(సిద్దిపేట): విశ్వబ్రహ్మణ సంఘం అభివృద్ధికి కృషిచేయాలని జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరిపూర్ణం, గురుమూర్తి, చేర్యాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పబ్బోజు విజయేందర్ సూచించారు. సోమవారం కొమురవెల్లిలో మండల కమిటీని ఎన్నుకున్నారు.


మండలాధ్యక్షుడిగా కనకాచారి

సంఘం మండలాధ్యక్షుడిగా స్వాములపల్లి కనకచారి ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా పబ్బోజు రాములు, విజయేందర్, ఉపాధ్యక్షులుగా ఉప్పలాచారి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సద్గుణాచారి, కార్యవర్గ సభ్యులుగా కనకచారి, శ్రీనివాస్, బాలచారి, లక్ష్మీనర్సయ్య ఎన్నికయ్యారు.

వైభవంగా నవరాత్రులు

ప్రశాంత్‌నగర్/బెజ్జంకి/చిన్నకోడూరు/సిద్దిపేట రూరల్/నంగునూరు: వినాయక నవరాత్రోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పలుప్రాంతాల్లో వివిధ రూపాల్లో గణేశుడు విశేష పూజలందుకుంటున్నాడు. సాయంకాలం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. మండపాల వద్ద అన్నదానం చేస్తున్నారు.





సిద్దిపేటలో నవరాత్రోత్సవాలు...

విద్యార్థులకు వ్యాక్సినేషన్

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల ఉన్నత పాఠశాలలో జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య ఆధ్వర్యంలో సోమవారం టీకాలు వేశారు. తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలన కోసం విధిగా టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ శివశంకర్, పీఏసీఎస్ చైర్మన్ సోమిరెడ్డి, నాయకులు మల్లయ్య, వేణు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది రేణుక, మహేందర్ పాల్గొన్నారు.

Zone Guide

వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ గ్రామ కమిటీలు

సిద్దిపేట రూరల్: మండల పరిధిలోని నారాయణరావుపేటలో సోమవారం వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి అల్లం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వీహెచ్‌పీ, భజరంగ్‌ధళ్ గ్రామ కమిటీలను ఏర్పాటుచేశారు. వీహెచ్‌పీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పిట్ల సుధాకర్, కార్యదర్శిగా జిల్లెల్ల రమేశ్, సందీప్, భజరంగ్‌దళ్ సంయోజక్‌గా కొంగరి సాగర్, శేఖర్, ధర్మప్రముఖ్‌గా సంతోష్, సత్సంగ్ ప్రముఖ్‌గా క్రాంతి, గోరక్షా ప్రముఖ్‌గా శ్రీధర్, సామాజిక సమరతా ప్రముఖ్‌గా మేకల నవీన్, సేవాప్రముఖ్‌గా శేఖర్, సంపర్క్ ప్రముఖ్‌గా శేఖర్, మఠమందిర్ రవీందర్‌రెడ్డి, భజరంగ్‌దళ్ విద్యార్థి ప్రముఖ్‌గా లోకేశ్, ధర్మప్రసాద్, మారుతి, కర్నెన్న, గోరక్షా తిరుమల్‌రెడ్డి, అఖండప్రముఖ్‌గా పవన్, న్యాయ సలహాదారుడిగా శ్రీకాంత్, గౌరవ సలహాదారునిగా ఎల్లం, బొందన్న, వెంకట్ నియమితులయ్యారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి నాగేందర్, భజరంగ్‌దళ్ జిల్లా కార్యదర్శి ధర్మప్రసాద్, అశోక్, రమేశ్ గౌడ్, గణేశ్, నవీన్, విబిన్ పాల్గొన్నారు.

గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

చేర్యాల(సిద్దిపేట): పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తామని గౌడ ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంబటి సిద్దయ్యగౌడ్, అంబాల వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, బచ్చన్నపేట, నర్మెట మండలాల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 8019440533, 9948458531 నంబర్లలో సంప్రదించాలన్నారు. కనకయ్య, యాదగిరి, బాలకిషన్, బాలభాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గం

సిద్దిపేట ఎడ్యుకేషన్: తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని సోమవారం నియమించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ కె. రంగారావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షుడిగా గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శిగా వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కనకరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా హారిక, కోశాధికారిగా విద్యాసాగర్, సభ్యులుగా అశోక్, నరేశ్ నియమితులయ్యారు.

ఇంటర్వ్యూ

నాగమునికుమార్
అంశం: ఇంటర్ విద్య
సిద్దిపేట ఎడ్యుకేషన్



సాక్షి: నాణ్యమైన విద్యాబోధనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఐఈఓ: ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల స్థానంలో గెస్ట్ లెక్చరర్లను నియమించాం. పలు సామాజిక, నైతిక అంశాలపై వారానికోసారి ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించాను.

సాక్షి: గ్రామీణప్రాంత విద్యార్థుల కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

డీఐఈఓ: గ్రామీణ విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మంత్రి హరీశ్‌రావు ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు క్రీడా హబ్‌గా సిద్దిపేటను తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేలా పీడీలతో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాం.

సాక్షి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల పరిస్థితి ఏమిటి?

డీఐఈఓ: జిల్లాలోని దాదాపు అన్ని కళాశాలలో మౌలిక వసతులు ఉన్నాయి. కొన్ని కళాశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చివరిదశలో ఉంది. అవి త్వరలో అందుబాటులోకి వస్తాయి. టాయిలెట్ల నిర్మాణం జరుగుతోంది.

–సిద్దిపేట ఎడ్యుకేషన్

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేకులు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌలీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$
$= (9p^2 + 12p + 3) + 1$
$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..

Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore





MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్తైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భళా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



దేశభాషలందు తెలుగు లెస్స

నేడు తెలుగు భాషా దినోత్సవం



జగదేవ్‌పూర్(గజ్వేల్):

తెలుగు నుడి కారంలో , పలుకుబడుల్లో జాతీయాల్లో ఎంతో మమకారం ఉంది. తెలుగు భాష తియ్యని పదాలతో భాషిస్తోంది. తెలుగు భాషలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తే భాషపై మమకారం పెరుగుతుంది. అమ్మ అనే మాటల్లో ఉన్నంత ఆప్యాయత అనురాగం..మమ్మీ డాడీ అనే ఆంగ్ల పదాల్లో లేదు. ఆంగ్ల భాష వ్యామోహంలో చిక్కుకుపోయి అమ్మభాష చిన్నబోతుంది. తెలుగు భాషకు వెలుగు తేవాలంటే ప్రజలకు , ప్రభుత్వానికి మాతృభాషపై మమకారం పెరగాలి. 'దేశభాషాలందు తెలుగు లెస్స' అని కీర్తించిన శ్రీకృష్ణదేవరాయలు భాషాభిమానం అందరిలో రావాలి. 'అన్యభాషలు నేర్చి ఆంధ్రంబురాదనుట కంటే చచ్చుటమంచింది' అని కాళోజీ మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగులో మాట్లాడేవారన్నా, తెలుగు బోధించేవారన్నా, ప్రజలకు ప్రభుత్వానికి అభిమానం కలిగినప్పుడే తెలుగు వెలుగు చూస్తుందని.. నేడు తెలుగు దినోత్సవం సందర్భంగా కొంత మంది తెలుగు భాషాభిమానులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.



సీ: తానికి కస్తూరి తలచ తీపికి తేనె
గాంభీర్యమునకు దిగ్గజవరమ్ము
కవి పండితులు గోరు కల్పాఖ్యశాఖము
ఆశ్రితావళికి మహామృతమ్ము
భూలోక జనులకు గోలోకమనవచ్చు
ఘనవస్తు వితతికి ఘనతరంబు
నన్నయాదులగన్న కనక గర్భపుతల్లి
నవరసస్థితి గన్న నవ్యగరిమ
అందులో నుత్తమమ్మాంధ్ర భాగవతము
భాస్కరాదుల శ్రీరామ భావకవిత
భారతాంధ్రీకృతంబు సుభాసురంబు
ఆంధ్రభాషా విశేషంబు నాంధ్రులకును.

–రఘురామశర్మ, తెలుగు భాషోపాధ్యాయులు, గొల్లపల్లి పాఠశాల

కాపాడుకోవాలి..



తెలుగుపై ప్రజలకు, ప్రభుత్వానికి మమకారం పెరగాలి. ఇరువర్గాల ధ్యాసలు సమాంతరంగా సాగినప్పుడే భాష వికాసం జరుగుతుంది. ప్రజల్లో కలిగిన ఆంగ్ల వ్యామోహం వల్ల తెలుగువారు నేడు సంకరభాషను మాట్లాడుతున్నారు. స్వచ్ఛమైన తెలుగును మాట్లాడి మన భాష సంస్కృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఉపాధి కోసం ఆంగ్లం అవసరమైనప్పటికీ తెలుగును కాపాడుకోవాల్సి న అవసరం ఉంది.

–రాజశేఖర్‌శర్మ, తెలుగు ఉపాధ్యాయులు, కవి

ప్రమాదపుటంచుల్లో..

ప్రభుత్వం తెలుగు భాషకు పొంచి ఉన్న ముప్పును గుర్తించాలి. ప్రాచీన భాష అయిన తెలుగు నేడు ఆంగ్ల వ్యామోహంతో ప్రమాదపుటంచుల్లో ఉంది. ఐక్యరాజ్యసమితి వివరాల ప్రకారం అనేక భాషలతో పాటు తెలుగు కూడా అతి త్వరలో అంతరించే స్థితిలో ఉందని తేటతెల్ల అయింది. మన తెలంగాణ మన తెలుగు విధానంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలి.

–శశిధర్‌శర్, ఉపాధ్యాయులు

కన్నతల్లి లాంటి భాష..



తెలుగు భాష కన్నతల్లివంటిది. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఆంగ్ల భాషపై మోజు పెంచుకుంటున్నారు. దీంతో తెలుగు భాష అంతరించిపోయో ప్రమాదం ఉంది. తెలుగును ప్రాథమిక స్థాయిలో పిల్లలకు మాతృభాషలో తర్ఫీతం పొందితే అన్ని భాషలు సులువుగా అర్థం అవుతాయి. ప్రస్తుతం ఆంగ్లంపై ఉన్న ప్రేమ తెలుగుపై లేకుండాపోయింది. కన్నతల్లిలాంటి తెలుగును కాపాడుకు కోవాలి.

–అనురాధ, ఉపాధ్యాయురాలు

అంగీకార పత్రం తీసుకోవాలి

- కలెక్టర్ వెంకట్రాంరెడ్డి
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

సిద్దిపేటటౌన్: ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను అందజేసి సురక్షితంగా కాపాడుకునేలా ఆయా కుటుంబాల నుంచి అంగీకార పత్రాలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటి ఎదుట పండ్ల మొక్కలను నాటుకునేలా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హరిత రక్షణ కమిటీ సమావేశం నిర్వహించి హోమ్ సీడ్ ప్లాంటేషన్‌లో భాగంగా జామ, దానిమ్మ, ఉసిరి, నిమ్మ, మునగ మొక్కలను ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా ఇంటింటి వారీగా సర్వే నిర్వహించి ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే బుధవారం జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బతుకమ్మ చీరల పంపిణీ , రైతు సమన్వయ సంఘాల ఏర్పాటుపై భూముల సర్వేపై పూర్తి స్థాయిలో సూచనలు ఇవ్వడం జరుగుతుందని అధికారులకు వివరించారు. ఈ సమీక్షలో జేసీ పద్మాకర్, ఆర్డీఓ ముత్యంరెడ్డి, డీఆర్డీఏ ఇన్‌చార్జి పీడీ సురేశ్‌బాబు, డీఎఫ్‌ఓ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): అంతరించిపోతున్న ప్రకృతిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళా శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ బూర విజయ అన్నారు. సోమవారం చిన్నకోడూరులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు అంగన్‌వాడీ టీచర్ల సెక్టార్ మీటింగ్‌లో పాల్గొన్నారు. గ్రామాల్లో రోడ్లన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు మహిళా సంఘాలు, అంగన్‌వాడీలు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జాఫర్ ఖాన్, ఏపీఎం మహిపాల్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హుస్నాబాద్ :

తెలంగాణ రాష్ట్ర ఫోటాకాన్ కరాటే సంఘం ఆధ్వర్యంలో 33వ జాతీయ షోటోకాన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2017 పోటీల్లో హుస్నాబాద్ మోడల్ స్కూల్‌కు చెందిన వివేకానంద్ అండర్–12, కటా విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. ఆయనను ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి, తల్లిదండ్రులు పున్న శంకర్, కవిత, కోచ్ అయిలయ్య అభినందించారు. అలాగే స్థానిక సీవీ రామన్ హైస్కూల్‌కు చెందిన అశ్విత్‌తేజ, యశ్వంత్‌లు ద్వితీయ స్థానాల్లో నిలిచి వెండిపతకాలు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కాయిత నారాయణరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, కరాటే శిక్షకులు బొల్లి అయిలయ్య, శ్రీనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బంగారు పతక విజేతను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హుస్నాబాద్ : సిద్దిపేటలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి ఆటల పోటీలకు హుస్నాబాద్‌కు చెందిన కేరళ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కబడ్డీ విభాగంలో కె. శ్రీకాంత్, అరవింద్, ఖోఖో విభాగంలో సంతోష్, రమేశ్, జీ పవన్, డిస్కత్రో విభాగంలో శ్రీకాంత్, వాలీబాల్ విభాగంలో వి. అజయ్‌లు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సోమవారం తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ శైలేందర్, పీఈటీ సంజీవ్ పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

సినిమా, టీవీ ప్రసారాలపై సమీక్ష అవసరం



వడ్డేపల్లి మల్లేశం

అక్కన్నపేట(హుస్నాబాద్): సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలు ,ఆకృత్యాలు, అత్యాచారాల, దోపిడి, దౌర్జన్యాలపై విద్యారంగ, మానసిక విశ్లేషకులు, సామాజిక శాస్త్రవేత్తలతో చర్చలు జరపాలని తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సినిమారంగ, టీవీ ప్రసారాలను గమనిస్తే అందులో వాడే భాష, సంభాషణలు దురుసుతనం అశ్లీల చిత్రీకరణ, అశ్లీల సాహిత్యం నేటి యువతరం మీద దుష్ప్రభావం కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపోని ఈర్ష్యా, ద్వేషాలు కల్పిసూ స్త్రీనిస్త్రీయే నింధించడం, అక్రమ సంబంధాలను చూపించడం వల్ల మానవవిలువలు పతనమవుతున్నాయన్నారు. టీవీ, సినిమారంగాలపైన ఆంక్షలుండాలని మానవనాగరికతకు భిన్నమైన వాటిని కట్టడి చేయాలని ఇందుకు కోసం ప్రభుత్వం నిపుణులతో తరుచుగా సమీక్ష నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వందశాతం మరుగుదొడ్లు నిర్మించాలి

జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్‌బాబు

హుస్నాబాద్‌రూరల్:

గ్రామీణ ప్రాంతంలో వందశాతం మరుగు దొడ్లు నిర్మించుటకు స్వశక్తి మహిళలు ముందుండాలని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు మహిళ మండల సమాఖ్యా భవనంలో డివిజన్‌లో మద్దూరు, అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాల వీఏఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వంద శాతం మరుగు దొడ్లు నిర్మించే విధంగా మహిళ సంఘాల సభ్యులు కృషి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న పనులపై అవగహన కల్పించాలని, పశువుల, గొర్రెల పాకల గురించి రైతులకు వివరించి నిర్మించుకొనే విధంగా గ్రామ సభలు ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో మంజూరు చేసిన మరుగు దొడ్లను 15 రోజుల్లో పూర్తి చేసి బిల్లులు చెల్లించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి, ఏసీ శ్రీనివాస్, ఏపీఓ వేణుమాధవ్, ఏపీఎంలు శ్రీనివాస్, రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

హలో సాక్షి..
సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి: 95055 07605

సాక్షి సిద్దిపేట
మన సిద్దిపేట
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



నంగునూరు(సిద్దిపేట): నంగునూరు మండలం అప్పలాయిచెర్వులో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించేందుకు కొన్ని నెలల క్రితం మంచినీటి ట్యాంక్ నిర్మించారు. గ్రామంలో అన్ని ఇళ్లకూ పైపులైన్ వేసినప్పటికీ ట్యాంక్ నిర్మాణం అసంపూర్తిగా మిగలడంతో నీరు సరఫరా చేయడంలేదు. అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన కరువైంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9866553321

'నంగునూరు' సభ గరం.. గరం

- సభ్యుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం
- రంగనాయక సాగర్‌కు రైతుల సహకారంపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి



అధికారులను నిలదీస్తున్న సర్పంచ్

నంగునూరు(సిద్దిపేట): సర్వసభ్య సమావేశానికి సభ్యుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నంగునూరు మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాకపోవడం సరికాదని, ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులపై ఫిర్యాదు చేస్తామని అన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైనప్పటికీ డబ్బులు రాలేదని సమావేశంలో పలువురు సర్పంచ్‌లు ఫిర్యాదు చేశారు. కాగా వివిధ కారణాల వల్ల 220 మందికి డబ్బులు ఖాతాల్లో జమ కాలేదని, వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఏఓ మోహన్ సమాధానం ఇచ్చారు. నంగునూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈపాస్ విధానంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని తహసీల్దార్ విజయభాస్కర్‌ను నిలదీశారు. అలాగే మిషన్ భగీరథ పనులు మందకొడిగా సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఏఈ నరేశ్‌ను నిలదీశారు.

రైతులకు ధన్యవాదాలు

రంగనాయక సాగర్ నిర్మాణం కోసం పరిహారం రాకున్నా భూముల్లో పనులు జరిగేలా సహకరిస్తున్న ఐదు గ్రామాల రైతులకు ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభం కావాల్సిన సభకు సకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. గతేడాది మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని లేకుంటే నిధులు వెనక్కి వెళ్తాయని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ సారయ్య, ఏఎంసీ చైర్మన్ పురేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింలుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు రమేశ్ గౌడ్, సోమిరెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్, తహసీల్దార్ విజయభాస్కర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అమర వీరులకు నివాళి

చిన్నకోడూరు(సిద్దిపేట): హైదరాబాద్ బషీర్‌బాగ్ పోరాటంలో మృతిచెందిన విద్యుత్ అమరవీరులకు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో చిన్నకోడూరులో ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ కార్యదర్శి రేవంత్‌కుమార్ మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిపై నిర్బంధాలు, అరెస్టులు దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట కమాన్: విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సంస్మరణ సభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కె.గోపాల స్వామి అధ్యక్షతన జరిగిన సభలో రేవంత్‌కుమార్, జగన్, శశిధర్, నాగరాజు, భాస్కర్, వెంకట్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం

- జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌రెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొమురవెల్లి, ఐనాపూర్, తపాస్‌పల్లిల్లో మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన బూత్‌కమిటీలు, అనుబంధ సంఘాలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. మద్దూరు మండలం బైరాన్‌పల్లిలో వచ్చే నెల నాలుగో తేదీన నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సింహులు, మల్లేశం, స్వామిగౌడ్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, భిక్షపతి, మల్లేశం పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

- సమస్యల పరిష్కారానికి పోరాటం
- జిల్లా కార్యదర్శి నరేశ్

చేర్యాల(సిద్దిపేట): విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందని జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల నరేశ్ అన్నారు. సోమవారం చేర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరయ్యారు. టీఆర్ఎస్ హయాంలో విద్యారంగం సమస్యల వలయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, కిరణ్‌కుమార్, రాకేశ్, నవీన్, కృష్ణవంశీ, భాను, అరుణ్, దివ్య, రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

పీహెచ్‌సీ ప్రారంభించాలని వినతి

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని నాగపురి గ్రామంలో రెండేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలంటూ సోమవారం జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌చంద్రకు స్థానిక యువకులు వినతిపత్రం అందించారు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యసేవలు అందించాలని కోరినట్లు వారు తెలిపారు. వార్డు సభ్యుడు బండకింది కర్ణాకర్, సత్యనారాయణ, స్వామి, సిద్ధులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యోగ శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రోజుకో గంట యోగ సాధనతో ఆరోగ్యంగా జీవించవచ్చని శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతతను సాధించవచ్చన్నారు. సిద్దిపేట పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి ఆలయంలో రోజూ సాయంత్రం 5.30 గంటలకు యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చందు, శశిధర్ రెడ్డి, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

'కుల వృత్తులకు కేసీఆర్ అండ'

చేర్యాల(సిద్దిపేట): కనుమరుగవుతున్న కుల వృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శివగారి అంజయ్య, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు వంటి అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలతో బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌పై ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలన్నారు.
సమావేశంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు పరశురాములు, నాయకులు సురేందర్‌రెడ్డి, దేవర చంద్రారెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సతీశ్‌గౌడ్, శ్రీనివాస్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

సీపీఎస్ రద్దు చేయాలి

- జాక్టో ఆధ్వర్యంలో ర్యాలీ
- కలెక్టరేట్‌లో వినతి

సిద్దిపేట ఎడ్యుకేషన్: ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలతో ముడిపడి ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు రామచంద్రం అన్నారు. సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఉద్యోగుల హక్కు అయిన పింఛన్‌కు ప్రభుత్వాలు విధిగా రక్షణ కల్పించాలన్నారు. సెప్టెంబర్ 1న పింఛన్ విఘాత దినంగా భావించి మూకుమ్మడి సెలవులతో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో జాక్టో జిల్లా సభ్యులు జైన సత్యం, రామస్వామి, గౌరారెడ్డి, నర్సింగరావు, చంద్రభాను, పద్మారెడ్డి, రంగారావు, ప్రవీణ్‌కుమార్, వెంకటేశం, మనీశకుమార్, రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ

చిన్నకోడూరు(సిద్దిపేట): సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చిన్నకోడూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆందోళన ఉధృతం చేస్తామని పలువురు నాయకులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి విద్రోహదినంగా పాటించాలన్నారు. వివిధ సంఘాల నాయకులు నర్సింహాచారి, లక్ష్మయ్య, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

గొర్రెలకు వైద్యం చేయించాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): గుర్రాల గొంది గ్రామంలో గొర్రెలు అనారోగ్యంతో చనిపోతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గొర్రెలు పంపిణీ చేసింది. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి.

–సింగారవేణి బాలరాజు, గుర్రాలగొంది

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

'కోర్టు స్టే ఉల్లంఘించి టవర్ల పనులు'

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి

సిద్దిపేటరూరల్: మండలంలోని చిన్న గుండవెల్లి శివారులో సోలార్ హై టెన్షన్ విద్యుత్ టవర్ల పనులను అనుమతుల్లేకున్నా స్థానిక ఎస్సై అండతో కొనసాగిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి ఆరోపించారు. పొలాల్లోంచి నిర్మిస్తుండడంతో రైతులు కోర్టు ద్వారా స్టే ఆర్డర్ తెచ్చుకున్నారని తెలిపారు. సోమవారం పనులు జరుగుతున్న ప్రాంతాన్ని నరోత్తంరెడ్డి సందర్శించారు. రైతులకు పరిహారం చెల్లించలేదన్నారు. పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పనులు ఇలాగే కొనసాగితే రెండు మూడు రోజుల్లో రూరల్ పోలీస్‌స్టేషన్ ముట్టడిస్తామన్నారు. ఆయన వెంట జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జిల్లెల్ల రమేశ్ గౌడ్, మండలాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, తదితరులు ఉన్నారు.

టై, బెల్టుల పంపిణీ

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలకు చెందిన అల్లం శ్రీనివాస్ తన కుమారుడు ప్రశాంత్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక బాలికల పాఠశాలలో విద్యార్థినులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు మంజుభార్గవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. సర్పంచ్ అరుణ, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నర్సింగరావు, ఎంఈఓ రాములు, ఉపసర్పంచ్ కొండయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

చేర్యాల(సిద్దిపేట): ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. దొమ్మాట క్రాస్ రోడ్డు సమీపంలో తీగలు చేతికందే ఎత్తులో ఉన్నాయన్నారు. పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

రేషన్ డీలర్‌పై చర్యలకు వినతి

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని కల్లెపెల్లిలోని రేషన్ దుకాణంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు నరేందర్‌రెడ్డి, ముత్తయ్య, పరశురాం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.



తుప్పు పడుతున్నాయ్

ఏరియా ఆసుపత్రిలో అధికారులు, డాక్టర్ల కోసం గతంలో పనిచేసిన వాహనాలు ప్రస్తుతం తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. చిన్నపాటి మరమ్మతులు చేయిస్తే నడిచే వాహనాలను పట్టించుకోవడం లేదు. అధికారులు వాటిని వేలం వేస్తే ఆదాయం సమకూరుతుందని పలువురు పేర్కొన్నారు.
–స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సాక్షి, సిద్దిపేట

సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గాగిల్లాపూర్‌లో సోమవారం పలు అభివృద్ధి పనులు, సీసీ కెమరాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.30లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం భవనాన్ని సత్వరమే నిర్మించాలని సూచించారు. శనిగరం ప్రాజెక్టు నుంచి మండలానికి రూ.20లక్షలతో కాల్వలు పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘం భవనానికి రెండు గుంటల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన టీఆర్ఎస్ నాయకుడు అన్నాడి సత్యనారాయణరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ సైదులు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు భూమయ్య, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



భవనానికి శంకుస్థాపన చేస్తున్న రసమయి

2019 ఎన్నికల్లో జగనే ముఖ్యమంత్రి

సిద్దిపేట టౌన్: 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తప్పక విజయం సాధిస్తారని, నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, విచ్చలవిడిగా డబ్బులు పంచి గెలించిందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా నాయకులు మేదరి విజయ్, కొండా రాజలింగం అన్నారు. సోమవారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. సమావేశంలో నాయకులు వంగరి నారాయణ, అల్లాడి రాజశేఖర్, శివప్రసాద్ పాల్గొన్నారు.


విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ


కొముర‌వెల్లి(సిద్దిపేట): విశ్వబ్రహ్మణ సంఘం అభివృద్ధికి కృషిచేయాలని జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరిపూర్ణం, గురుమూర్తి, చేర్యాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పబ్బోజు విజయేందర్ సూచించారు. సోమవారం కొమురవెల్లిలో మండల కమిటీని ఎన్నుకున్నారు.

మండలాధ్యక్షుడిగా కనకాచారి

సంఘం మండలాధ్యక్షుడిగా స్వాములపల్లి కనకచారి ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా పబ్బోజు రాములు, విజయేందర్, ఉపాధ్యక్షులుగా ఉప్పలాచారి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సద్గుణాచారి, కార్యవర్గ సభ్యులుగా కనకచారి, శ్రీనివాస్, బాలచారి, లక్ష్మీనర్సయ్య ఎన్నికయ్యారు.

వైభవంగా నవరాత్రులు





సిద్దిపేటలో నవరాత్రోత్సవాలు...

ప్రశాంత్‌నగర్/బెజ్జంకి/చిన్నకోడూరు/సిద్దిపేట రూరల్/నంగునూరు: వినాయక నవరాత్రోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పలుప్రాంతాల్లో వివిధ రూపాల్లో గణేశుడు విశేష పూజలందుకుంటున్నాడు. సాయంకాలం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. మండపాల వద్ద అన్నదానం చేస్తున్నారు.

విద్యార్థులకు వ్యాక్సినేషన్

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల ఉన్నత పాఠశాలలో జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య ఆధ్వర్యంలో సోమవారం టీకాలు వేశారు. తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలన కోసం విధిగా టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ శివశంకర్, పీఏసీఎస్ చైర్మన్ సోమిరెడ్డి, నాయకులు మల్లయ్య, వేణు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది రేణుక, మహేందర్ పాల్గొన్నారు.

Zone Guide

వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ గ్రామ కమిటీలు

సిద్దిపేట రూరల్: మండల పరిధిలోని నారాయణరావుపేటలో సోమవారం వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి అల్లం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వీహెచ్‌పీ, భజరంగ్‌ధళ్ గ్రామ కమిటీలను ఏర్పాటుచేశారు. వీహెచ్‌పీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పిట్ల సుధాకర్, కార్యదర్శిగా జిల్లెల్ల రమేశ్, సందీప్, భజరంగ్‌దళ్ సంయోజక్‌గా కొంగరి సాగర్, శేఖర్, ధర్మప్రముఖ్‌గా సంతోష్, సత్సంగ్ ప్రముఖ్‌గా క్రాంతి, గోరక్షా ప్రముఖ్‌గా శ్రీధర్, సామాజిక సమరతా ప్రముఖ్‌గా మేకల నవీన్, సేవాప్రముఖ్‌గా శేఖర్, సంపర్క్ ప్రముఖ్‌గా శేఖర్, మఠమందిర్ రవీందర్‌రెడ్డి, భజరంగ్‌దళ్ విద్యార్థి ప్రముఖ్‌గా లోకేశ్, ధర్మప్రసాద్, మారుతి, కర్నెన్న, గోరక్షా తిరుమల్‌రెడ్డి, అఖండప్రముఖ్‌గా పవన్, న్యాయ సలహాదారుడిగా శ్రీకాంత్, గౌరవ సలహాదారునిగా ఎల్లం, బొందన్న, వెంకట్ నియమితులయ్యారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి నాగేందర్, భజరంగ్‌దళ్ జిల్లా కార్యదర్శి ధర్మప్రసాద్, అశోక్, రమేశ్ గౌడ్, గణేశ్, నవీన్, విబిన్ పాల్గొన్నారు.

గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

చేర్యాల(సిద్దిపేట): పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తామని గౌడ ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంబటి సిద్దయ్యగౌడ్, అంబాల వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, బచ్చన్నపేట, నర్మెట మండలాల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 8019440533, 9948458531 నంబర్లలో సంప్రదించాలన్నారు. కనకయ్య, యాదగిరి, బాలకిషన్, బాలభాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గం

సిద్దిపేట ఎడ్యుకేషన్: తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని సోమవారం నియమించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ కె. రంగారావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షుడిగా గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శిగా వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కనకరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా హారిక, కోశాధికారిగా విద్యాసాగర్, సభ్యులుగా అశోక్, నరేశ్ నియమితులయ్యారు.

ఇంటర్వ్యూ

నాగమునికుమార్
అంశం: ఇంటర్ విద్య
సిద్దిపేట ఎడ్యుకేషన్



సాక్షి: నాణ్యమైన విద్యాబోధనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఐఈఓ: ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల స్థానంలో గెస్ట్ లెక్చరర్లను నియమించాం. పలు సామాజిక, నైతిక అంశాలపై వారానికోసారి ప్రత్యేక తరగతలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించాను.

సాక్షి: గ్రామీణప్రాంత విద్యార్థుల కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

డీఐఈఓ: గ్రామీణ విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మంత్రి హరీశ్‌రావు ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు క్రీడా హబ్‌గా సిద్దిపేటను తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేలా పీడీలతో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాం.

సాక్షి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల పరిస్థితి ఏమిటి?

డీఐఈఓ: జిల్లాలోని దాదాపు అన్ని కళాశాలలో మౌలిక వసతులు ఉన్నాయి. కొన్ని కళాశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చివరిదశలో ఉంది. అవి త్వరలో అందుబాటులోకి వస్తాయి. టాయిలెట్ల నిర్మాణం జరుగుతోంది.

–సిద్దిపేట ఎడ్యుకేషన్

సాక్షి సిద్దిపేట
మన దుబ్బాక
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని అందె క్రాస్ రోడ్డు మూల మలుపు వద్ద ఎలాంటి కంచె లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. మూలమలుపు రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

రోడ్లకు మహర్దశ

పల్లెలు, పట్టణాల సమగ్రాభివృద్ధికి రహదారులే పటుగొమ్మలు. మౌలిక వసతుల్లో భాగమైన రోడ్లు బాగుంటేనే ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఉండదు. అభివృద్ధిలో పట్టణాలతో పల్లెలు పరుగులు తీయాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగానే దుబ్బాక నియోజక వర్గంలోని రోడ్లన్నీ వందల కోట్ల రూపాయలతో పునరుద్ధరిస్తున్నారు. -దుబ్బాక



జోరుగా డబుల్ రోడ్డు పనులు

- రూ. 8 కోట్లతో చీకోడు రోడ్డు విస్తరణ
- డబుల్ రోడ్లతో ప్రయాణికుల హర్షం
- అంతర్ జిల్లా రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
- తీరనున్న ప్రయాణికుల అవస్థలు
- రెండుజిల్లాలకు అనుసంధానం

దుబ్బాక: మండల కేంద్రమైన దుబ్బాక నుంచి చీకోడు వరకు గల 5/2 కిలో మీటర్ల రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చారు. 21.02.2016 రోజున రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించిన రోడ్డుకు నాబార్డుకు చెందిన రూ. 8 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. దీంతో పనులు వేగవంతంగా పూర్తయి నేడు బీటీ దిశగా ముందుకు సాగుతోంది. నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాకకు ఎంతో ప్రాముఖ్య గల ఈ రోడ్డు రెండు జిల్లాలైన కామారెడ్డి, సిరిసిల్ల రాజన్న జిల్లాలకు అనుసంధానంగా ఉంది. రోడ్డు వెడల్పు చేయడంతో దుబ్బాక అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతోంది. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా సులువుగా వాహనాలపై సులువుగా ప్రయాణిస్తున్నారు. ఈ డబుల్ రోడ్డు నిర్మాణంతో మండల పరిధిలోని కమ్మర్‌పల్లి, అచ్చుమాయపల్లి, పరశురాంనగర్ గ్రామాల మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మీదుగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజరాజేశ్వరాలయానికి ప్రయాణికులు, భక్తులు సులువుగా వెళ్లడమే కాకుండా దూరం కూడా తగ్గింది.

సింగిల్ రోడ్లకు మోక్షం..

మండల పరిధిలోని చీకోడు, ఆరెపల్లి, పోతారం, గంభీర్‌పూర్, శిలాజీనగర్ గ్రామాలతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి, కోలమద్ది, నర్మాల గ్రామాల మీదుగా కామారెడ్డి జిల్లాలోకి ప్రవేశిస్తారు. గ్రామాల మధ్య రోడ్డు సౌకర్యం మెరుగు పడడంతో పల్లెలకు, మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు ప్రజల రాకపోకలు పెరిగాయి. చీకోడు నుంచి ఆరెపల్లి, పోతారం, గంభీర్ పూర్, శిలాజీనగర్ గ్రామాల మీదుగా రాజన్నసిరిసిల్ల జిల్లా సరిహద్దు వరకు గల 8 కిలో మీటర్ల మేరకు డబుల్ రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వం మరో రూ. 10 కోట్లను మంజూరు చేసింది. డబుల్ రోడ్డుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది. 8 కిలో మీటర్ల రోడ్డు పూర్తయితే కామారెడ్డి జిల్లాకు దూరం తగ్గడమే కాకుండా సులువైన ప్రయాణం చేయొచ్చు. దుబ్బాక–చీకోడు గ్రామాల మధ్య ఉన్న డబుల్ రోడ్డు, బీటీ రోడ్లుగా మారడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోయిందని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సింగిల్ రోడ్లన్నీ డబుల్ రోడ్లు..



నియోజక వర్గంలోని మండల కేంద్రాలకు వచ్చే రోడ్లన్నీ డబుల్ రోడ్లుగా మారుస్తున్నాం. డబుల్ రోడ్లకు ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజక వర్గంలోని మండల, పల్లెలు అభివృద్ధిలో వెనుకబడ్డాయి. రహదారుల నిర్మాణమే పల్లెలకు అందాన్నిస్తాయి. రోడ్ల నిర్మాణానికి రహదారుల వెంట భూమి యాజమానులు సహకరించాలి.

– ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

న్యూస్ బాక్స్

సెలవు కోరుతూ ఎంఈఓకు వినతి

మిరుదొడ్డి(దుబ్బాక): నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల పరిధిలోని ఉపాధ్యాయులు సామూహిక సెలవు కోరుతూ సోమవారం ఎంఈఓ జోగు ప్రభుదాసుకు సెలవు అనుమతి పత్రాలు అందించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు అందె రాంచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు మల్లేశం, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శివాజీ, విశ్వరూపం, వెంకటనర్సింహులు, గౌతమి, బాల్‌రాజు, బాలకృష్ణ, శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, షకీల్, మల్లేశం, ఎద్దు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడికందుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్. జైపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అధ్యక్షతన సిద్దిపేటలో ఆదివారం రాత్రి జరిగిన సమావేశంలో జయపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు.

అమరవీరుల పోరాటం మరువలేనిది



దుబ్బాక: ఉమ్మడి రాష్ట్రంలోని నరహంతక చంద్రబాబు పాలనలో పెంచిన విద్యుత్ బిల్లులను తగ్గించాలని శాంతియుతంగా పోరాటం చేస్తున్న ప్రజలను తుపాకులతో కాల్చి, ఎంతమంది గర్భకోశాన్ని మిగిల్చిందని సీపీఎం నాయకులు సాధిక్ అన్నారు. సోమవారం దుబ్బాక సీఐటీయూ కార్యాలయంలో విద్యుత్ అమర వీరుల వర్ధంతిని పురస్కరించుకుని అమర వీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, రాజు, ఆంజనేయులు, వెంకటేష్, రజనికాంత్, శ్రీకాంత్, సంపత్, శశికాంత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు



మిరుదొడ్డి(దుబ్బాక): సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వంజరి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి సంక్షేమ పథకం గడప గడపకు చేరుతున్న తీరు. కాంగ్రెస్ నేతల కనిపించవ అని అన్నారు. కార్యక్రమంలో కో అప్షన్ మెంబర్ ఎండీ. హస్సేన్, ఎంపీటీసీ ధార స్వామి, టీఆర్ఎస్ మండల నాయకులు సిరినేని వెంకట్, గడ్డం జ్ఞానేశ్వర్ ఉన్నారు.

భూంపల్లిలో అమర వీరుల వర్ధంతి



మిరుదొడ్డి (దుబ్బాక): మండల పరిధిలోని భూంపల్లిలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో విద్యుత్ అమర వీరుల వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి పాల్గొని అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగేందర్, రాజు, గణేష్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మౌలిక వసతులు కల్పించాలి



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని శాఖా గ్రంథాలయంలో మౌలిక వసతులు లేక పాఠకులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉన్నప్పటికి మౌలిక వసతులు లేక తిప్పలు పడుతున్నారు. గ్రంథాలయం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పందులు, కుక్కలు చేరి పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలి.

– కొండ శ్రీనివాస్, పాఠకుడు, మిరుదొడ్డి



మన దుబ్బాక
సాక్షి సిద్దిపేట
మంగళవారం | ఆగస్టు | 29 | 2017

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి



మిరుదొడ్డి(దుబ్బాక): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరుస్తూ బీజేపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీజేపీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి మాదవనేని రఘునందన్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మిరుదొడ్డిలో బీజేపీ మండల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిలచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, 2019లో బీజేపీదే అధికారం అన్నారు. టీఆర్‌ఎస్‌వన్నీ ఒట్టి భ్రమలేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట కమలాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్, నియోజక వర్గ నాయకులు కాన్గంటి శ్రీనివాస్, మిరుదొడ్డి సర్పంచ్ మద్దెల రోషయ్య, సూకూరి లింగం, వడ్లూరి నర్సింహారెడ్డి, జోగ్గారి బాల్‌నర్సు, కొండల్‌రెడ్డి, దేవరాజు, మల్లేశం , గుడ్డెల్లి సంజీవులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక నగర పంచాయతీ పరిధిలో ఎస్సీ లబ్ధిదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ భోగేశ్వర్ మాట్లాడుతూ ఎస్ బిహెచ్, ఆంధ్రాబ్యాంక్, ఏపీజీవీబీ బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. మూడు బ్యాంక్‌ల్లో కలిపి మొత్తం 51యూనిట్లు ఉన్నాయని తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని దుంపలపల్లి, చెల్లాపూర్, ధర్మాజీపేట, లచ్చపేట, మల్లాయిపల్లి, చేర్వాపూర్, దుబ్బాక వార్డులకు చెందిన లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా రాజు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని కొత్త బస్టాండ్‌లో హైమాస్ట్ కరెంటు స్తంభం గద్దె పూర్తిగా శిథిలావస్థకు చేరింది. బలంగా గాలి వీస్తే చాలు కూలిపోయేంత ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టి ప్రమాదాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేస్తా..

ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

దుబ్బాక:సీఎం కేసీఆర్ ఇస్తున్న ప్రొద్బలంతో నియోజక వర్గంలోని పేదల సొంతింటి కళను నిజం చేస్తానని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాకలో నిర్మిస్తోన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలోని పేద ప్రజలకు వేయి ఇళ్లను నిర్మించేంత వరకు విశ్రమించేది లేదని, దసరా రోజున కొంత మంది ఇళ్లులేని పేదలకు తాళం చెవిలిచ్చి, రంగ రంగ వైభవంగా గృహప్రవేశాలు చేస్తామన్నారు.ఎవరైనా దళారులు ఇళ్లు ఇప్పిస్తామని మోసం చేసే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, వారి వివరాలను తన దృష్టికి తీసుకరావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ మాధవనేని బాపురావు, నాయకులు ఆస స్వామి, తౌడ శ్రీనివాస్, రొట్టె రమేశ్, గన్నె భూంరెడ్డి, సద్ది రాజిరెడ్డి, బండి రాజు, పర్స కృష్ణ, పడాల నరేశ్, మర్గల సత్యానందం, కీసర రాములు, పర్స నరేశ్, కాంట్రాక్టర్ల సంఘం మధుసూదన్‌రెడ్డి, వడ్లకొండ మధు తదితరులు ఉన్నారు.

‘డబుల్’ మంజూరు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల నిర్మాణ స్థలంలో నివాస ఇళ్లు కోల్పోతున్న ఇరువురి కుటుంబాలకు ‘డబుల్’ మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. పట్టణ కేంద్రానికి చెందిన సిరిసిల్ల బాలమణి, కాంబ్లే దేవదాస్‌లకు ఇళ్లు డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ స్థలంలో కోల్పోతున్నారు.

ప్రహరీకి నిధుల మంజూరు..

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని భూంపల్లిలోని శివాలయ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి రూ. 5 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని సోమ




మిరుదొడ్డి: నిధుల మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

వారం ఆయన స్వగృహమైన సిద్దిపేటలో ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బుర్ర లింగంగౌడ్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ కొమ్మాట బాలకృష్ణ, అందె ఎంపీటీసీ జక్కిరెడ్డి సోమేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యుడు దుబ్బరాజం, మల్లేశం, భూంపల్లి శివాలయం కమిటీ సభ్యులు దుర్గారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీను. లింగం తదితరులు పాల్గొన్నారు.

రాయపోలు(దుబ్బాక):దౌల్తాబాద్ మండలం శేరిపల్లిబందారం పరిధిలోని నర్సంపేటలో గ్రామచావిడి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. మధిర గ్రామం కావడంతో తమ గ్రామంలో ఏదైనా సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు భవనం లేదని స్థానికులు ఎమ్మెల్యే రామలింగారెడ్డిని ఇటీవల కలసుకుని విన్నవించుకున్నారు. కాగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చంద్రం, అంజి తదితరులు గ్రామంలో పర్యటించారు. చావిడి నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేశారు. విషయాన్ని ఫోన్‌లో ఎమ్మెల్యేకు వివరించారు. కాగా సదరు ప్రదేశంలో చావిడి నిర్మించేందుకు నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే చెప్పినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

మూషిక వాహన గజాననా..!

దుబ్బాకరూరల్(దుబ్బాక):వినాయక నవరాత్రి ఉత్సవాలు సోమవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణంలో గంగపుత్ర యూత్, బోస్ యూత్, బాబూజగ్జీవన్‌రాం యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అదే విధంగా మండలంలోని



గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో..



బోస్ యూత్ ఆధ్వర్యంలో....

ప్రజలు, వివిధ సంఘాలు, యూత్ అసోసియోషన్ వారి ఆధ్వర్యంలో గణనాథులకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

Zone Guide

రేణుకమ్మ ఆలయంలో పూజలు

దుబ్బాకరూరల్(దుబ్బాక):మండలంలోని పెద్దగుండవెల్లిలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రతి మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారు. దేవాలయానికి మండలంలోని ప్రజలే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

తిమ్మాపూర్‌లో పశువుల సంత

దుబ్బాకరూరల్(దుబ్బాక): మండలంలోని తిమ్మాపూర్‌లో ప్రతి మంగళవారం పశువుల సంత నిర్వహిస్తారు. ఈసంతకు రైతులు అధిక సంఖ్యలో వస్తుంటారు. తమ వ్యవసాయ పనులకు అవసరమయ్యే పశువులను క్రయవిక్రయాలు చేస్తారు.

ఇంటర్వ్యూ

పంజాల కవిత
అంశం : గ్రామాల అభివృద్ధి
ఎంపీపీ ,మిరుదొడ్డి



ప్రశ్న: మండల పరిధిలో ఏయే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి?

జవాబు: మండల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు, నిరుపేద వదువులకు కల్యాణ లక్ష్మి, షాదీముబార క్, బీడీ కార్మికులకు జీవన భృతి, ప్రతి గ్రామానికి తాగు నీటిని అందించడానికి మిషన్ భగీరథ, బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి మిషన్ కాకతీయ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే ప్రతి తల్లికి కేసీఆర్ కిట్లు, గూడు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ , సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి నేతృత్వంలో విజవంతంగా అమలువుతున్నాయి.

ప్రశ్న: మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయా?

జవాబు: మండల పరిధిలో మొత్తం 201 చెరువులు, కుంటలు ఉన్నాయి. మిషన్ కాకతీయలో 40 చెరువులకు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. రెండవ విడతలో 41 చెరువులకు 60 శాతం పూర్తయ్యాయి. మూడవ విడత కింద 17 చెరువులకు పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు కాగా ప్రస్తుతం వర్షాభావం కారణంగా పనులు నిచిలిచిపోయాయి. మొత్తంగా మిషన్ కాకతీయ పునరుద్ధరణ పనులకు 16.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కూడవెల్లి వాగుపై మండల పరిధిలోని అల్వాల, మిరుదొడ్డి, మల్లుపల్లి, కాసులాబాద్. రుద్రారం, మోతె గ్రామాల చెక్ డ్యాంల నిర్మాణాలు మిషన్ కాకతీయలో పూర్తి కావచ్చాయి.

ప్రశ్న: భూమి లేని దళితులకు ఎక్కడెక్కడ భూ పంపిణీ చేశారా?

జవాబు: ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని లక్ష్మినగర్, కాసులాబాద్ దళితులకు భూ పంపిణీ జరిగింది. ఒకప్పుడు కూలీ పనులు చేసుకుంటూ కడు దుర్భరమైన జీవితాలను అనుభవించిన దళితులు ఇప్పుడు రైతులుగా మారి తమ బతుకులను మార్చుకుంటున్నారు.

ప్రశ్న: గూడు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయి?

జవాబు: మండల పరిధిలో నిలువ నీడ లేని కుటుంబాలను గుర్తించాం. అందుకు చెప్యాల క్రాస్ రోడ్డులో, మల్లుపల్లిలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా అమలవుతున్నాయి.

ప్రశ్న: సంక్షేమ పథకాల అమలు తీరును ఎలా పర్యవేక్షిస్తున్నారు?

జవాబు: మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు. ప్రతి మూడు నెలలకోమారు జరిగే మండల సర్వసభ్య సమావేంలో సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించడం జరుగుతుంది. సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించి మరింత పకడ్బందీ అమలు చేయడానికి కృషి చేయడానికి అవకాశం కలుగుతుంది.





గజ్వేల్ : పట్టణంలోని 8వ వార్డులో ఇళ్ల మధ్యనే పొదలు ఉండటం ఇబ్బందికరంగా పరిణమించింది. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ సైతం సక్రమంగా లేక అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను తీర్చాలని నగర పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

సిబ్బంది కొరత తీరేనా?

- నగర పంచాయతీకి అవరోధంగా సమస్య
- ఖాళీలు భర్తీచేయాలంటున్న నిరుద్యోగులు
- టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ పైనే ఆశలు



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ కార్యాలయం

గజ్వేల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీకి సిబ్బంది కొరత శాపంగా పరిణమించింది. ఏళ్లతరబడి వీటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం అలుముకోగా...అభివృద్ధికి అవరోధమేర్పడుతుంది. మరోవైపు సకాలంలో పనులు కాక సాధారణ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నగర పంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్న క్రమంలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది....

2012 జనవరిలో ఆవిర్భవించిన గజ్వేల్ నగర పంచాయతీ ముట్రాజుపల్లి, క్యాసారం, ప్రజ్ఞాపూర్ గ్రామాల వీలీనమైన సంగతి తెల్సిందే. ప్రస్తుతం 50వేల జనాభా, 20 వార్డులతో నగర పంచాయతీ పరిధి పెరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బంది లేకపోవడం అవరోధంగా మారింది. నాలుగో తరగతి ఉద్యోగులు 120మంది ఉండగా ఇందులో కేవలం అయిదుగురే రెగ్యులర్ ఉద్యోగులుండగా..మిగితావారంతా ఔట్ సోర్సింగ్ సిబ్బందే. నిజానికి రెగ్యులర్ ఉద్యోగులు 13మంది ఉండాలి. ఇదిలావుంటే రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్, మరో రెండు టీపీబీఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాల్సి ఉండగా వీటిని భర్తీ చేయడంలో ఏళ్ల తరబడి అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా నగర పాలన అస్తవ్యస్తంగా మారింది. నగర పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధికి ప్రతిపాదనలు సకాలంలో రూపొందించి నిధులు రాబట్టడంలో జాప్యం నెలకొంటుంది. మరోవైపు పట్టణంతోపాటు విలీన గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు, మంచినీటి పైప్‌లైన్ల లీకేజీలను సమర్థవంతంగా పరిష్కరించే అవకాశం లేకుండా పోతోంది. ప్రతి కౌన్సిల్ సమావేశంలోనూ వార్డుల వారీగా పేరుకుపోతున్న పెండింగ్ సమస్యలపై వాగ్వాదాలు చోటుచేసుకుంటున్న సంగతి తెల్సిందే. కొద్ది రోజుల్లో వెలువడనున్న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌లో ఈ ఖాళీలకు మోక్షం లభించవచ్చనే ఆశాభావం నిరుద్యోగుల్లో ఉంది.

సమస్యను పై అధికారులకు నివేదించాం



గజ్వేల్ నగరపంచాయతీలో సిబ్బంది కొరత సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించడం జరిగింది. సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఏర్పడుతున్న మాట వాస్తవమే. వీటిని ఉన్నతాధికారులు గుర్తించారు. తొందర్లోనే టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌లో ఈ ఖాళీలను భర్తీ చేస్తారు.

–నగరపంచాయతీ
చైర్మన్ గాడిపల్లి భాస్కర్

న్యూస్ బాక్స్

సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం



జగదేవ్‌పూర్ (గజ్వేల్): టీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకుడు సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మడుపు భూంరెడ్డి అన్నారు. నాలుగు రోజలు క్రితం సాంబయ్య గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఆయన మండల టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి వట్లిపల్లిలో సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సాంబయ్య కుటుంబానికి భరోసా కల్పించారు. దశదిన కర్మ ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు యాదమ్మ, నరేష్, మల్లయ్య, రవి, నాయకులు రాములు, సత్యం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్



వర్గల్(గజ్వేల్): పీఆర్టీయూ జిల్లా కార్యవర్గంలో వర్గల్ మండలానికి చోటు దక్కింది. జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని జబ్బాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు దేవగణిక శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయనను మండల ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీ నర్సింహరెడ్డిలు అభినందించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

ముదిరాజ్ మహాసభ అధ్యక్షుల ఎంపిక



కనకయ్యకు నియామక పత్రం అందజేస్తున్న పిట్ల సత్యనారాయణ

వర్గల్(గజ్వేల్):

మర్కూక్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకల కనకయ్య ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో మండల కార్యవర్గం వివరాలను నూతన అధ్యక్షుడు కనకయ్య వెల్లడించారు. ఉపాధ్యక్షుడిగా మర్కూక్‌కు చెందిన లింగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పొయ్యిల కనకయ్య(చేబర్తి), సంయుక్త కార్యదర్శిగా గుర్రాల సత్యనారాయణ (వెంకటాపూర్), కోశాధికారిగా తిప్పనబోయిన శ్రీనివాస్ (దామరకుంట), కార్యవర్గ సభ్యులుగా గుర్రాల నర్సింలు(పాతూరు), గడీల రామచంద్రం (అంగడి కిష్టాపూర్), లోకుల నర్సింలు (భవానందపూర్), సారె గణేష్ (కర్కపట్ల), నారని మల్లేశం (ఎర్రవల్లి) ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. కార్యవర్గ ఎన్నిక వర్గల్ మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది.

లోకల్ వాయిస్

రోడ్లన్నీ బురదమయం



గజ్వేల్‌రూరల్ : గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని వీధుల్లో సీసీ రోడ్లు లేక గుంతలమయమయ్యాయి. వర్షాలు కురుస్తుండడం వల్ల రోడ్లన్నీ బురదమయంగా మారి నడవడానికి వీలు లేకుండా పోయింది. వాహన దారులు రాత్రిపూట ప్రయాణించాలంటనే నరకయాతన అనుభవించాల్సి వస్తోంది. గుంతలు గుంతలుగా ఉండే దారిలో పడి ప్రయాణికులకు గాయాలవుతున్న అధికారులు సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారు.

– భూమేష్. బెజుగాం



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి
(శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

ఇంకెన్నాళ్లో పనులు?



జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని వట్టిపల్లిలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించి నెల రోజులు దాటుతున్నా ఇంత వరకు పూర్తి చేయడం లేదు. దీంతో బీసీ కాలనీల వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కాలనీల్లో అండర్ డ్రైనేజీ పనులు పూర్తి అయినా సీసీ రోడ్లు వేయడంలో జాప్యం జరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లన్నీ తవ్వి పెట్టడంతో నడవలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

Zone Guide

రేపు వర్గల్‌లో ఉపాధిహామీ ప్రజాదర్బార్

వర్గల్(గజ్వేల్):ఉపాధి హామీ పథకం పనులపై పదవ విడత సామాజిక తనిఖీ ప్రజాదర్బార్ ఈ నెల 30 బుధవారం వర్గల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని ఎంపీడీఓ అనంతుల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సభలో గత ఏడాది ఉపాధి హామీ పనుల తీరుపై సామాజిక తనిఖీ బృందం తుది నివేదిక సమర్పిస్తుందన్నారు.

న్యూస్ బాక్స్

మొక్కల పంపిణీ

జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని దౌలాపూర్‌లో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమ్య మాట్లాడుతూ పంపిణీ చేసిన పండ్లు, పూల మొక్కలను నాటుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏసు, శివదాసు, నారాయణ ఉన్నారు.

నవరాత్రుల సందడి



కొండపాక(గజ్వేల్):మండల కేంద్రమైన కొండపాకలో పద్మశాలి సంఘం భవనంలో జాగృతీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు ప్రత్యేక పూజలందుకుంటూ ఆకర్శణగా నిలుస్తున్నాడు.

సామూహిక సెలవును విజయవంతం చేయాలి

గజ్వేల్‌రూరల్ : పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఉద్యోగులు నిర్వహించతలపెట్టిన 'సామూహిక సెలవు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ ఉద్యోగుల సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులు వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఉద్యోగికి వృద్ధాప్యంలో భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగి తన జీవితకాలంలో 30 నుంచి 40ఏళ్ల పాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత పరిస్థితి దుర్భరంగా మారుతుందన్నారు. ఉద్యోగికి పెన్షన్ పొందే హక్కు ఉందని... పెన్షన్ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అయితే ఇప్పటికే మండలంలో ఉన్నటువంటి 194మంది సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న నిర్వహించతలపెట్టిన 'సామూహిక సెలవు'కు మద్దతు తెలిపారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరారు.

అపహాస్యంగా ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్‌రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేంద్ర పర్యావరణ శాఖ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బాధితుల గోడు వినకుండా.. టీఆర్‌ఎస్ నాయకులతో ప్రాజెక్టులకు అనుకూలంగా మాట్లాడించి ప్రజాభిప్రాయ సేకరణను అపహాస్యం చేశారని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యదర్శి రామరాజుశర్మ, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కేంద్ర బృందం వద్దకు అసలైన బాధితులను వెళ్లనీయకుండా వారిని అక్రమంగా అరెస్టు చేసి... విపక్ష పార్టీ నాయకులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ... అనుమతించకపోవడం విచాకరమన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్‌వోసీ, డీపీఆర్, పర్యావరణ అనుమతులు లేకుండా భూసేకరణ చేపట్టిన తర్వాత పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో బాధితుల వద్దే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలే తప్ప పోలీసు బలగాలను దించి వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ.. అక్రమ కేసులు బనాయించడం సరైంది కాదన్నారు. కేంద్ర బృందం మరోసారి బాధితుల వద్దకే వెళ్లి అభిప్రాయ సేకరణ చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాలెంక నర్సింలు, నాయకులు నర్సింహచారి, గుంటుక శ్రీను, అజ్గర్, సుదర్శన్, బాల్‌నర్సయ్య, శివకుమార్, దుర్గిరాజు తదితరులు ఉన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ



కొండపాక(గజ్వేల్):ప్రజలకు నాణ్యమైన పండ్లు ఫలాలు లభించేందుకు ప్రభుత్వం ఇంటింటికీ పండ్ల మొక్కలను పంపిణీ చేస్తుందని ఎంపీపీ అనంతుల పద్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెద్దంకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దుద్దెడలో సోమవారం ఇంటింటికీ 5 రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాకి భూమవ్వ, నాయకులు దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్, రామస్వామి, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ భాస్కర్

గజ్వేల్‌రూరల్ : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో చేరేందుకు ఇది తొలిమెట్టులాంటిదన్నారు. అధ్యాపకులు బోధించే పాఠాలను శ్రద్ధగా వింటూ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో జూనియర్లకు స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ దుంబాల అరుణ, కౌన్సిలర్ ఆర్కే. శ్రీను, విశ్వతేజ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శౌరయ్య, తిరుపతిరెడ్డి, రమేష్‌లతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీనాజీపేట, నాచారంలో హెల్త్‌క్యాంపులు

వర్గల్(గజ్వేల్): జాతీయ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో సోమవారం వర్గల్ మండలం మీనాజీపేట, నాచారంలో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. క్యాంపు ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి నేతృత్వంలో వైద్యులు రాణి శర్మ, నాగమణి, సయీద్‌లు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు గడ్డమీది కళావతి విద్యాకుమార్ హాజరై శిబిరంలో వైద్య పరీక్షలు జరిపించుకున్నారు. శిబిరాల ద్వారా 36 మంది బ్లడ్‌ప్రెషర్, 31 మంది షుగర్, 180 మంది కీళ్ల నొప్పుల వ్యాధి గ్రస్తులు, మరో 24 మంది సాధారణ చికిత్సలు పొందారు. పారా మెడికల్ సిబ్బంది పీ శివ సాయి ప్రసాద్, మోహన్, సునీత ఉన్నారు.

ఇంటర్వ్యూ



అనిల్‌కుమార్
అంశం: దీన్‌దయాల్ పథకం
ఏడీఈ గజ్వేల్

సాక్షి: దీన్‌దయాళ్ పథకం గురించి వివరిస్తారా..?

అధికారి: ఈ పథకం గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు వర్తిస్తుంది. మున్సిపాలిటీ, నగర పంచాయతీలకు వర్తించదు. రూ. 125తో డీడీ చెల్లిస్తే గృహావసర కనెక్షన్ ఈ పథకం కింద అందజేస్తాం.

సాక్షి: ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ?

అధికారి: గజ్వేల్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని గజ్వేల్, ములుగు, వర్గల్, మర్కూక్, జగదేవ్‌పూర్ మండలాల నుంచి 600లకుపైగా దరఖాస్తులు వచ్చాయి.

సాక్షి: ఈ పథకం కింద ఏయే పరికరాలు అందజేస్తారు ?

అధికారి: విద్యుత్ కనెక్షన్, మీటర్, సర్వీస్‌వైర్, రెండు ఎల్‌ఈడీ బల్బులతో పాటు విద్యుత్ స్తంభం దూరంగా ఉంటే కొత్తగా స్తంభం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రూ. 2వేలకు పైగా విలువ చేసే పరికరాలు వినియోగదారులకు అందుతాయి. ఇది మంచి పథకం.

సాక్షి: ఈ పథకానికి చివరి గడువు...?


అధికారి: గడువు తేదీ ఇంకా రాలేదు. వచ్చే నెలాఖరు వరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

హలో సాక్షి..

హుస్నాబాద్ :	94909 77500
హుస్నాబాద్ రూరల్ :	94409 45276
కోహెడ :	94415 70891
కోహెడ రూరల్:	99496 57888
అక్కన్నపేట :	96664 97071
మద్దూరు:	78937 87844

సాక్షి సిద్దిపేట

మన హుస్నాబాద్



మంగళవారం | ఆగస్టు | 29 | 2017

శిథిలావస్థలో నీళ్ల ట్యాంకు



మద్దూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపంలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన నీళ్ల ట్యాంకు శిథిలావస్థకు చేరింది. అది ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించాలి.

-పాకాల కిరణ్‌కుమార్

-హుస్నాబాద్‌రూరల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

ప్రగతిబాటలో పట్టణం

- ఇప్పటికే మెయిన్‌రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ వెలుగులు
- నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్, స్టేడియం, గోదాం, రైతు బజార్..
- పలు అభివృద్ధి పనులకు రూ. 50 కోట్లు విడుదల
- సిద్దిపేట జిల్లాలో చేర్చిన తర్వాత మారుతున్న హుస్నాబాద్ రూపురేఖలు



ఎల్లమ్మ చెరువు వద్ద కొనసాగుతున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు

హుస్నాబాద్: సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌ను కలిపిన తర్వాత పట్టణాభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఉద్యమాలకు పురిటిగడ్డగా ఉన్న పట్టణంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న కోట్లాది రూపాయల నిధులతో హుస్నాబాద్ రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటికే నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పట్టణానికి కొత్త వెలుగు వచ్చింది. గతుకుల రోడ్ల స్థానంలో తారు రోడ్లు, ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రైతు బజారు, ఆధునిక గ్రంథాలయం, మినీ ట్యాంక్ బండ్, మినీ స్టేడియం, పలు రెసిడెన్షియల్ హాస్టల్‌ల నిర్మాణాలు పట్టణానికి అదనపు హంగులుగా మారనున్నాయి. ప్రధాన రహదారులకు ఇరువైపుల నాటిన పచ్చని మొక్కలతో పట్టణానికి ఆకుపచ్చ కళ వచ్చింది. ఇప్పటికే స్థానిక విద్యార్థులకు సాంకేతిక విద్య అందించడానికి పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. రూ.3 కోట్లతో డిగ్రీ కళాశాల భవనం, రూ.88 లక్షలతో మిని స్టేడియం నిర్మాణ పనులు కొనసాగుతుండగా, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.1 కోటికి ప్రతిపాదనలు పంపారు. రూ.50 లక్షల వ్యయంతో నిర్మించే రైతు బజారుకు శంకుస్థాపన చేశారు. కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ఆధునాతన వసతులతో టౌన్ హాల్ నిర్మాణానికి ఇటీవలే రూ.2 కోట్లు మంజూరయ్యాయి. మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన భోదన అందించడానికి సకల సౌకర్యాలతో మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల, గిరిజన బాలురకు గురుకుల పాఠశాల పట్టణం ముంగిట్లోకి వచ్చింది. జిల్లాలోనే అధికంగా గిరిజనులు ఉన్న ఈ ప్రాంతంలో గిరిజన కమ్యూనిటి హాల్ నిర్మాణానికి 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. భవన నిర్మాణానికి రూ.1 కోటి నిధులు సైతం మంజూరయ్యాయి. పట్టణం నుంచి సమీప పల్లెలకు వెళ్లడానికి 20 నూతన బస్సులను మంజూరు చేసినట్లు మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. ఆరు ఎక్స్‌ప్రెస్ బస్సుల కోసం ప్రతిపాదనలు సైతం పంపించారు. రూ.33 లక్షలతో బస్టాండ్ ఆధునీకరణ చేపట్టారు.

కార్యాలయాల నిర్మాణాలు..

ఒకప్పుడు మండల కేంద్రంగా ఉన్న పట్టణాన్ని డివిజన్ కేంద్రంగా రూపాంతరం చెందడంతో ఆర్డీఓ కార్యాలయం, విద్యుత్ డివిజన్ కార్యాలయ భవనం కోసం రూ. 50 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. డ్రైవింగ్ లైసన్స్‌లు, వాహనాల రిజిస్ట్రేషన్ కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా ఎం.వీ.ఐ కార్యాలయాన్ని ప్రారంభించారు.

గతుకుల రోడ్లకు సొగసులు..

వర్షం వస్తే బురదయమంగా మారే గతుకుల రోడ్లను సీసీ రోడ్లు, తారు రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను విడుదల చేసింది. సీఎం కేసీఆర్ పట్టణాభివృద్ధికి రూ.1 కోటి మంజూరు చేశారు. ఇప్పటికే బస్ డిపో బైపాస్ రోడ్డులో రూ.2.80 కోట్ల వ్యయంతో తారు రోడ్డును నిర్మించారు. స్మశానవాటిక రహదారి, కబర్‌స్తాన్‌కు వెళ్లేందుకు సీసీ రోడ్డు, వరద ముంపు నుంచి పట్టణ ప్రజలకు విముక్తి చేసేందుకు మురికి కాల్వల నిర్మాణానికి రూ.2.80 కోట్లు పనులకు టెండర్లు పూర్తయ్యాయి. అలాగే ఆస్పత్రి బైపాస్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. ఈ రహదారి పూర్తయితే రింగ్‌రోడ్ ఏర్పడి పట్టణానికి కొత్త రూపు రానుంది. వ్యవసాయ మార్కెట్‌లో రైతుల విశ్రాంతి గది నిర్మాణానికి రూ.50 లక్షలు, గోదాంల నిర్మాణానికి రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, మల్లెచెట్లు చౌరస్తా, గాంధీ చౌరస్తా, అనబేరి చౌరస్తా, అరపల్లె చౌరస్తా, నాగారం ఎక్స్‌రోడ్ చౌరస్తాలను సుందరీకరణ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు సర్వే చేశారు. దీంతో రానున్న రోజుల్లో హుస్నాబాద్ మోడల్ పట్టణంగా మారనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో..



నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రజల సహకారంతో సిద్దిపేట జిల్లాలో చేరిన నాటి నుంచి అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తున్నాం. గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టులతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. రానున్న రెండేళ్లలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

–ఒడితెల సతీష్‌కుమార్, ఎమ్మెల్యే హుస్నాబాద్

న్యూస్ బాక్స్

ఆశాలకు పెంచిన వేతనాలు ఎప్పుడిస్తారు?

వైఎస్సార్సీపీ మండలాధ్యక్షుడు కనుకాచారి



మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచుతున్నట్లు ప్రకటించి మూడు నెలలు దాటిన నేటికి అమలు కాలేదని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షుడు వడ్లూరి కనుకాచారి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..పెంచిన జీతాలను సెప్టెంబర్ 5వ తేదిలోపు చెల్లించకుంటే ఆశాలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రమేశ్, లక్ష్మణ్, రాకేష్, మహేందర్ పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం మండలాధ్యక్షుడిగా రమేశ్

కోహెడ(హుస్నాబాద్): బీసీ యువజన సంఘం మండలాధ్యక్షుడిగా నక్క రమేశ్‌ను నియమించినట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి రాజు తెలిపారు. సోమవారం రమేశ్‌కు ఆయన నియామక పత్రాన్ని అందించారు. తన నియమానికి సహకరించిన సంఘం ప్రతినిధులు వలుస సుభాష్, గోవిందు సురేష్ కు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

సేవాలాల్ గుడిని అక్కన్నపేటలోనే నిర్మించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ గుడి నిర్మాణాన్ని అక్కన్నపేట మండలంలోనే ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు రాజునాయక్, జిల్లా అధ్యక్షుడు గుగులోతు భాస్కర్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ..జిల్లాలోనే అధికంగా గిరిజన తండాలు ఉన్న మండలం అక్కన్నపేట అని అన్నారు. కానీ కొంత మంది రాజకీయ నాయకులు అత్యుత్సాహంతో సేవాలాల్ గుడిని హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ తండాలో ఏర్పాటు చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఇదే జరిగితే మండలంలోని గిరిజనులను ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

పదవులిచ్చిన పార్టీకే శాపనార్థాలా?

హుస్నాబాద్: ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాజ్యసభ్య సభ్యులుగా అవకాశం ఇస్తే, ఇప్పుడు అదే పార్టీ భూస్థాపితం అవుతుందని ఎమ్మెల్యే శాపనార్థాలు పెట్టడం సరికాదని కరీంనగర్ డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి అన్నారు. సోమవారం లింగమూర్తి ప్రకటన విడుదల చేశారు. గుర్తింపు లేని సంస్థలు సీఎంకు లాభాపేక్షతో అవార్డు ప్రకటిస్తే పూర్వపరాలు తెలుసుకోకుండా గవర్నర్ ప్రశంసించాడని మండిపడ్డారు. ఇది గవర్నర్ భజన చేసినట్లుగా ఉందని అనడంలో తప్పు ఏలా అవుతుందని ప్రశ్నించారు. గడిచిన 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే అనేక ప్రాజెక్టులను నిర్మించి లక్షల ఎకరాలకు నీరందిస్తుండగా, కోటి ఎకరాలకు నీరందిస్తామని టీఆర్ఎస్ నేతలు పదే పదే చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టులను మూడేళ్ల నుంచి స్టేట్‌మెంట్లకే పరిమితం చేశారన్నారు. నేటికి తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్


బురద రోడ్లతో బాధలు



హుస్నాబాద్: పట్టణంలోని అంతర్గత రహదారులు చిన్న వర్షానికే బురదమయం అవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొరం పోస్తున్న అధికారులు, రోలింగ్ చేయకపోవడంతో వర్షాలకు మట్టి కొట్టుకు పోతోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

–గుత్తికొండ విద్యాసాగర్,
బీజేపీ పట్టణాధ్యక్షుడు, హుస్నాబాద్

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)

ఆహార భద్రత కమిషనర్‌ను కలసిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): ఆహర భద్రత కమిషనర్ తిరుమలరెడ్డిని మండలంలోని కురెల్లా గ్రామనికి చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వలుస సుభాష్ కలిశారు. జిల్లాలో ఆహర భద్రత చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గుంతి గోవర్ధన్‌రెడ్డి, జంగ విజయ, రాజు, శ్యామల, హారతి, ఎన్‌జీఓ, చలనం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శైలజ

మద్దూరు(హుస్నాబాద్): మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ సెలవులపై వెళ్లడంతో డిప్యూటీ తహసీల్దార్ శైలజకు ప్రభుత్వం తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.



మొక్కల.. పరిశీలన..

మండలంలోని తంగళ్లపల్లిలో హరితహారంలో నాటిన మొక్కలను ఎంపీడీఓ శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, శిరీష పాల్గొన్నారు.
-కోహెడరూరల్(హుస్నాబాద్)

ప్రభుత్వ వైద్య కళాశాల కోసం తీర్మానం చేయండి

జడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీకి యువజన కాంగ్రెస్ నేతల వినతి

హుస్నాబాద్: ఈనెల 29న జరగనున్న కరీంనగర్ జెడ్పీ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కోసం తీర్మానం చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ భూక్య మంగకు యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పక్షాన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల క్రితం సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చినప్పుడు కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇచ్చిన నేటికి అమలు కాలేదన్నారు. దీనిపై పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. అలాగే కరీంనగర్‌కు వచ్చిన సైనిక్ స్కూల్, లేదర్‌పార్క్, ఐటీ పార్క్, టెక్స్‌టైల్స్ పార్క్‌ను రద్దు చేసి ఇతర జిల్లాలకు తరలించారన్నారు. ఈ అంశాలపై జడ్పీ సమావేశంలో తీర్మానం చేయించాలని వారు కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి అక్కు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు వాల నవీన్ పాల్గొన్నారు.



ఎంపీపీకి వినతి పత్రం ఇస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

Zone Guide

31న ఉపాధి రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

హుస్నాబాద్‌రూరల్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తులు చేసుకున్నా లబ్ధిదారులకు ఈ నెల 31న ఉదయం 10.30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి సోమవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు వచ్చే సమయంలో కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్‌కార్డును వెంటతీసుకురావాలని సూచించారు.

9న హుస్నాబాద్‌లో లోక్ అదాలత్

కోహెడ(హుస్నాబాద్): హుస్నాబాద్ కోర్టులో సెప్టెంబర్ 9న లోకఅదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ చందా తిరుపతి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..క్రిమినల్ కేసులో బాధితులైయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు కోర్టు కానిస్టేబుల్ యాదగిరి సెల్ నంబర్ 96521 51036ను సంప్రదించాలని సూచించారు.

సెప్టెంబర్ 1న సామూహిక సెలవు

కోహెడ(హుస్నాబాద్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..సెప్టెంబర్ 1న సాముహిక సెలవు పెట్టినట్లు మండల సీపీఎస్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో గుండ రాము, జయపాల్‌రెడ్డి, కిష్టారెడ్డి, రాజు, ఒదయ్య, సురేందర్, బాలు మహేంద్ర, మణెమ్మ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



నాగరాజు

అంశం : రైతు వేదికల ఏర్పాటు

ఏఓ, హుస్నాబాద్

ప్రశ్న: రైతు వేదికలు ఎందు కోసం...?
జవాబు: రెండు గ్రామాలకు ఒక వ్యవసాయ భవనాన్ని ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇక్కడ ఒక ఏఈఓ ఉండి రైతులకు సలహాలు ఇస్తారు.
ప్రశ్న: మండలానికి ఎన్ని భవనాలు మంజూరయ్యాయి...?
జవాబు: హుస్నాబాద్ మండలానికి 3, అక్కన్నపేట మండలానికి 6 భవనాల కోసం ప్రతి పాదనలు పంపించాం.
ప్రశ్న: ఏ గ్రామాల్లో రైతు వేదికలు నిర్మిస్తున్నారు...?
జవాబు: హుస్నాబాద్ మండలంలో మహ్మదాపూర్, పందిల్ల, మీర్జాపూర్, అక్కన్నపేట మండలంలో అక్కన్నపేట, అంతక్కపేట, రేగొండ, గౌరవెల్లి, రామవరం, మల్లంపల్లిలో నిర్మాణాలకు ప్రతిపాదనలు పంచించాం.
ప్రశ్న: రైతు వేదికల ద్వార వ్యవసాయ సమస్యలు పరిష్కరమవుతాయ...?
జవాబు: రైతులకు సాగులో సమస్యలు వచ్చినప్పుడు అధికారుల సలహాల కోసం మండల కేంద్రాలకు వచ్చి సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. అధికారులు రైతు వేదికల్లో అందుబాటులోనే ఉండి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుంది.
ప్రశ్న: రైతు సమితిలను ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారు...?
జవాబు: మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. ఈ నెల 31న హైదరాబాద్‌లో రైతు సమితిల ఏర్పాటుపై శిక్షణ తరగతులు ఉన్నాయి. అప్పుడు పూర్తి సమాచారం వస్తుంది.

ఏకదంత..మనసంతా

వినాయక నవరాత్రుల్లో నాల్గవరోజైన సోమవారం మండపాల వద్ద భక్తుల పూజలు కొనసాగాయి. పలు చోట్ల వద్ద అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నిత్యం పూజలు, భక్తుల రాకపోకలతో మండపాల వద్ద కోలాహలం నెలకొంటోంది.
–హుస్నాబాద్, హుస్నాబాద్ రూరల్, కోహెడ, కోహెడ రూరల్, మద్దూరు



హుస్నాబాద్: రెడ్డి కాలనీలోని మండపం వద్ద..



మద్దూర్: లద్నూర్ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో పూజలు



కోహెడ: మల్లన్న ఆలయం వీధిలో పూజలు..